ప్రతిపక్షం

www.prathipaksham.in

ఆ ఇద్దరితో పెట్టుకోవద్దు 12

శనివారం 06.12.2025 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 256 పేజీలు:12 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu

ప్రజాపాలనకు రెండేండ్లు పూర్తవుతోందని రేవంత్ రెడ్డి వివరించారు. 'వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే' అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని ఆనాటి సీఎం కేసీఆర్ దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రైతుబంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యిందని రేవంత్ రెడ్డి తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని వివరించారు.

తెలంగాణ అభివృద్ధే ముఖ్యం

దీనికోసం ఎవరినైనా కలుస్తా.. ఎవరితోనైనా ఎక్కడైనా మాట్లాడతా

- అవసరమైతే ఢిల్లీని కూడా ఎదిరిస్తా
- తెలంగాణ వస్తే మేలు జరుగుతుందనుకున్నారు
- జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆశించారు
- బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒరిగిందేమీ లేదు
- పాలకుల ఆస్తులు మాత్రమే భారీగా పెరిగాయి
- జనం బతుకులు ఎక్కడివక్కడే ఉన్నాయి
- శౌర్యాన్నిప్రపంచానికి చూపిన గడ్డ ఓరుగల్లు
- ఓటే ఆయుధంగా గడీల పాలనను కూల్చారు
- బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి
- రూ. 532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రతిపక్షం ప్రత్యేక ప్రతినిధులు

వరంగల్, హైదరాబాద్, డిసెంబర్ 5: తెలంగాణ అభివృద్ధే తనకు ముఖ్యమని, ఇందుకోసం ఎవరినైనా కలుస్తాననీ, ఎవరితోనైనా మాట్లాడతాననీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అందరూ అండగా నిలిస్తే ఢిల్లీనైనా ఢీకొడతానని అన్నారు. తెలంగాణ వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని తెలిపారు. వరంగల్ ఎయిర్ పోర్టు కోసం గత సీఎం కేసీఆర్ ఏనాడూ ప్రయత్నించలేదని, పదేండ్లు ఈ రాష్ట్రాన్ని పాలించి కొత్తగా ఒక్క విమానాశ్రయాన్ని కూడా సాధించలేదని విమర్శలు గుప్పించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల లో భాగంగా సీఎం శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం నర్సంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారని కొనియాడారు. కాకతీయ విశ్వవిద్యాలయం పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయని

...:: మిగతా 2లో



త్వరలో యుద్ధం ముగింపు

భారత్ శాంతినే కోరుకుంటోంది

- మేము ఎవరి పక్షం కాదు, తటస్థమే
- చర్చలతోనే సమస్యలకు తగు పరిష్కారం
- అందుకు మేము భుజం భుజం కలిపి నిలబడతాం
- పుతిన్ తో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ
- మోడీ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నానన్న పుతిన్
- శాంతి చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడి
- రాజ్ ఘాట్ ను సందర్శించిన రష్యా అధ్యక్షుడు
- రాష్ట్రపతి భవన్ లోనూ పుతిన్ కు గౌరవ వందనం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన రెండో రోజుకు చేరుకుంది. శుక్రవారం నాడు ఉదయం ఆయన రాష్ట్రపతి భవన్‌లో ఆయనకు గౌరవ వందనం లభించింది. ఆ తర్వాత రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో హైదరాబాద్ హౌస్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కీలక అంశాలపై చర్చలు జరిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ ప్రధాని తాము ఎవరిపక్షం కాదని స్పష్టం చేశారు. చర్చలతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. భారత్ శాంతి పక్షమని స్పష్టం చేశారు. త్వరలో ప్రపంచశాంతి నెలకొంటుందన్నారు. ప్రజల కష్టాలు దూరమవుతాయని అన్నారు. శాంతి కోసం మేము చేసే అన్ని ప్రయత్నాలకు తాము భుజం భుజం కలిపి నిలబడతామని అన్నారు. ప్రపంచం త్వరలోనే తన ఆందోళనల నుండి ఉపశమనం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మాటలతో పుతిన్ కూడా ఏకీభవించారు. మీడియాతో మాట్లాడుతూ శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, రష్యా కూడా శాంతికి మద్దతు ఇస్తుందని

...:: మిగతా 2లో

రెపో రేటును కుదించిన ఆర్బీఐ

- 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి
- రుణాలు చౌకగా మారే అవకాశం
- ఖర్చు తగ్గి పొదుపు పెరుగుతుంది
- వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

ముంబై, డిసెంబర్ 5 : భారతీయ రిజర్వ్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ రెపో రేటును 25 బీపీఎస్ తగ్గించి 5.25 శాతం చేయడానికి నిర్ణయించింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం దీనిని ప్రకటించారు. రిజర్వ్ బ్యాంక్ ఈ ప్రకటనతో, ఇప్పుడు రెపో రేటు 5.5 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది. రెపో రేటు తగ్గడం వల్ల రుణాలు చౌకగా మారతాయి, దీనివల్ల పై ఖర్చు తగ్గుతుంది. పొదుపు పెరుగుతుంది. దీనికి ముందు, అక్టోబర్ ఒకటిన సమావేశం జరిగింది, ఇందులో రిజర్వ్ బ్యాంక్ రెపో రేటులో ఎటువంటి మార్పు చేయకుండా దానిని 5.5 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ శుక్రవారం

...:: మిగతా 2లో

ఇది పూర్తిగా ఆర్థిక సదస్సు

- రాబోయే 20 యేండ్లలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి
- అభివృద్ధి ప్రణాళికలకు ప్రతిబింబం
- విజన్ డాక్యుమెంట్ సమగ్రంగా ఉండాలి
- సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 5 : భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీలలో జరగబోయే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' పూర్తిగా ఆర్థిక సదస్సు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాబోయే 20 యేండ్లలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి, అభివృద్ధి ప్రణాళికలను ప్రతిబింబించే "తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్" ను ఆవిష్కరించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజా భవన్‌లో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, వరుసగా రెండు రోజుల ప్రోగ్రాం షెడ్యూల్ గురించి అధికారులు సీఎం కు వివరించారు. విజన్ డాక్యుమెంట్‌ను తుది రూపు ఇచ్చేందుకు సీఎం పలు సూచనలు చేశారు. భవిష్యత్ వృద్ధి ప్రణాళికలను ప్రాధాన్యంగా చేర్చాలని, ఈ పత్రాన్ని ప్రజలకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో ఈ గ్లోబల్ సమ్మిట్ విజయాన్ని

...:: మిగతా 2లో

87 అక్రమ లోన్ యాప్స్ తొలగింపు



- నిర్వాహకుల ఆగడాలకు కేంద్రం చెక్
- డేటా దుర్వినియోగం, మోసం వేధింపులు
- వీటిని అరికట్టడానికే కఠిన నిర్ణయం
- లోక్ సభలో మంత్రి హర్ష్ మల్హోత్రా ప్రకటన

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, డిసెంబర్ 5 : కరోనా తర్వాత సామాన్య, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. లక్షల మంది ఉద్యోగులు కోల్పోవడం, ఉపాధి తగ్గిపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతోంది. ఇందుకోసం అప్పులు చేయాల్సి వస్తోంది. బయట అప్పులు దొరకడం కష్టం కావడంతో సామాన్యులు తప్పనిసరి ఆన్‌లైన్ లోన్ యాప్స్‌ను ఆశ్రయిస్తున్నారు. వీటిలో అధిక వడ్డీ, సర్వీస్ ఛార్జీల రూపంలో వేలకు వేలు వసూలు చేస్తున్నా దిక్కుతోచని పరిస్థితులలో డబ్బులు తీసుకుంటున్నారు. ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేకుండా సెకన్లలోనే డబ్బులు అకౌంట్లో పడుతుండటంతో లోన్ యాప్స్‌కు ఆదరణ పెరుగుతోంది. కానీ, తిరిగి డబ్బులు కట్టలేని పరిస్థితులలో రుణదారులను లోన్ యాప్స్ నిర్వహకులు బ్లాక్‌మెయిల్ చేయడం, వేధించడం లాంటివి చేస్తున్నారు. వీరి బాధ తట్టులేక ఆత్మహత్య చేసుకుంటున్నవారు కూడా ఉన్నారు. ఈ క్రమంలో లోన్ యాప్స్ ఆగడాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 87 అక్రమ లోన్ యాప్‌లను బ్యాన్ చేసింది. డేటా దుర్వినియోగంతో పాటు మోసం, వేధింపులకు పాల్పడుతున్నారనే కారణంతో వాటిపై నిషేధం విధించింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఐటీ చట్టంలోని 2000లోని 69ఎ సెక్షన్ల ఆధారంగా బ్యాన్ విధించినట్లు తెలిపింది.

ప్రజల ఆందోళనలను తొగించేందుకు

ఈ విషయాన్ని కార్పొరేట్ వ్యవహారాల సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా లోకసభలో అధికారికంగా ప్రకటించారు. బలవంతంగా రుణదాతల నుంచి వసూలు చేయడం, దోపిడీకి పాల్పడటంతో ప్రజల ఆందోళనలను తొగించేందుకు అక్రమ కార్యకలాపాలకు పాల్పడే యాప్‌లను తొలగించారు. లోన్ యాప్స్‌పై కంపెనీల చట్టం 2013 ప్రకారం విచారణ, ఖాతాల తనిఖీ, వివరణాత్మక దర్యాప్తులతో సహా చర్యలు క్రమం తప్పకుండా తీసుకుంటామని వివరించారు. కంపెనీల చట్టం, 2013 కింద ఏదైనా ఉల్లంఘించినట్లు నిరూపితమైతే చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని నొక్కి చెప్పారు.



వెయ్యికి పైగా ఇండిగో విమానాల రద్దు

- 15 లోగా పునరుద్ధరణ జరగవచ్చు
- ఆపరేషనల్ సిస్టంను రీబూటింగ్ తో అంతరాయం
- ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ బహిరంగ క్షమాపణ

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్5: ఇండిగో విమాన సర్వీసులకు గత మూడు రోజులుగా తీవ్ర అంతరాయం తలెత్తడం, శుక్రవారం వెయ్యికి పైగా విమానాలు రద్దు కావడంపై ఆ సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ బహిరంగ క్షమాపణ చెప్పారు. శనివారంనాడు కూడా ఇదే సమస్య ఉంటుందని, వెయ్యి కంటే తక్కువగా విమానాలు రద్దు కావచ్చని చెప్పారు. డిసెంబర్ 10-15వ తేదీల్లోపు పూర్తి స్థాయిలో సర్వీసుల పునరుద్ధరణ జరగవచ్చని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ఇండిగో ఆపరేషనల్ సిస్టంను రీబూటింగ్ చేసిన కారణంగా

...:: మిగతా 2లో

పాన్ మసాలాపై కొత్త సెస్సు..

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆరోగ్య భద్రత నుంచి జాతీయ భద్రతకు సంబంధించిన కీలక బిల్లు ముజువాణీ ఓటుతో పాసైంది. ప్రజారోగ్యానికి ప్రతిబంధకంగా మారిన పాన్ మసాలాలపై కొత్త సెస్సు కు ఆమోదం లభించింది.

11

ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తు

నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

11

శ్రీలంకను ముంచేసిన ద్విత్వా తుఫాను

దిత్వా తుఫాన్ శ్రీలంకను ముంచేసంది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షా లు నమోదయ్యాయి. ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి.

11



బర్మింగ్ హామ్‌లో అగ్నిప్రమాదం

అమెరికాలోని బర్మింగ్‌హమ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు విద్యార్థులు ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపక విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

11

రాజకీయం

కేటీఆర్ ది విషపూరితమైన ఆలోచన

- ఎల్బీ నగర్ సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదా?
- అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు మంత్రిగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారు
- హిల్ట్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి కౌంటర్

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ విమర్శలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిప్పికొట్టారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ ఆరోపణలపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. హిల్ట్ పాలసీలో రెండు అంశాలు బీఆర్ఎస్ పాలనలో వచ్చినవే, ఆ ఫైల్‌పై మంత్రిగా కేటీఆర్ సంతకం చేసిన సంగతి మరిచారా? గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్ ప్లాట్లు వేలం వేశారు, హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా? ఓఆర్ ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. అయ్య ముఖ్యమంత్రిగా, కొడుకు పరిశ్రమల శాఖ మంత్రిగా కావలసిన వారి దగ్గర ముడుపులు తీసుకొని భూములను కన్వర్షన్ చేశారని అన్నారు. ప్రభుత్వ భూములు వేలం వేశారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా వేలాది ఎకరాలు వేలం వేశారని అన్నారు. ఎల్‌బీ నగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పీవీ రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగిందని, అక్కడ కెమికల్ ఫ్యాక్టరీతో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని అక్కడి ప్రజలు ఆందోళన కూడా చేశారని, ఈ కెమికల్ ఇండస్ట్రీని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది బీఆర్ఎస్ కాదా? ఈ ఫైలుపై అయ్య కొడుకులు సంతకాలు చేయలేదా? ఏ పాలసీతో ఈ కన్వర్షన్ చేశారని ప్రశ్నించారు. ఐడీపీఎల్ లో కూడా ఇదే విధంగా చేశారని, కేటీఆర్ కడుపునిండా విషమే ఉందని, విషం కక్కడానికి కూడా ఒక హద్దు, అదుపు, పద్ధతి ఉంటుందని అన్నారు. హిల్ట్ పాలసీపై బిజేపీ, బీఆర్ఎస్‌ది ఒకే డ్రామా అని, స్క్రిప్ట్ రాసేది ఒకరు... డెలివరీ చేసేది మరొకరు అని మంత్రి ధ్వజమెత్తారు.

తెలంగాణ అభివృద్ధే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. తెలంగాణ వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వరంగల్ జిల్లా ప్రజలు ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి కానీ, ప్రజల జీవితాలు మారలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఓటునే ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని ప్రజలను ప్రశంసించారు.

కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని

ప్రజాపాలనకు రెండేండ్లు పూర్తవుతోందని రేవంత్ రెడ్డి వివరించారు. 'వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే' అని ఆనాటి సీఎం కేసీఆర్ అన్నారని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని ఆనాటి సీఎం కేసీఆర్ దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రైతుబంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచుకున్న వారి పవర్ మాత్రమ్ కట్ అయ్యిందని రేవంత్ రెడ్డి తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌పై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్ పార్టీకి మాత్రమేనని వివరించారు. గత సీజన్‌లో తొమ్మిది రోజులలోనే రూ. తొమ్మిది వేల కోట్లను రైతు భరోసా కింద అన్నదాతలకు ఇచ్చామన్నారు. ఈ దేశంలో వరి అత్యధికంగా పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డుల ద్వారా 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డులలో కొత్తవారికి చేర్పులు, మార్పులకు అవకాశం కల్పించామన్న రేవంత్ రెడ్డి, సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌కు రండి

- జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాను ఆహ్వానించిన మంత్రి ఉత్తమ్
- తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కూ ఆహ్వానం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 5: హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న.. తెలంగాణ రైజింగ్2047 గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవ్వాలని.. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ప్రత్యేకంగా ఆహ్వానించారు రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. న్యూఢిల్లీలోని జమ్ముకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను మంత్రి కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం.. ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సమ్మిట్ కు వారు ప్రత్యక్షంగా హాజరు కాలేకపోతున్నానని , గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అదేవిధంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. కాగా, తెలంగాణ రైజింగ్ గ్లోసమ్మిట్ 2047కు హాజరు కావాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు.

త్వరలో యుద్ధం ముగింపు

మొదటిపేజీ తరువాయి

అన్నారు. శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నానికి తాను అండగా నిలుస్తానని పుతిన్ చెప్పారు. భారతదేశం వైఖరిని ధ్రువీకరిస్తూ, రెండు దేశాలు శాంతిని సాధించడంలో ఐక్యంగా ఉన్నాయని, ప్రపంచ శాంతిలో భారతదేశం ముఖ్యమైన పాత్రను ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పుతిన్ భారత పర్యటన భారత్ -రష్యా సంబంధాలకు ఒక అగ్నిపరీక్ష లాంటిది. రక్షణ ఒప్పందాలు, చౌకైన చమురు, సాంకేతికత కోసం భారతదేశం రష్యాపై ఆధారపడుతుంది. కానీ అమెరికా ఆగ్రహాన్ని కోరుకోదు. పాశ్చాత్య ఆంక్షల మధ్య రష్యాకు భారతదేశం వంటి నమ్మకమైన మార్కెట్ అవసరం.

ఒకే కారులో మోడీ-, పుతిన్

భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం లభించింది. పాలెం ఎయిర్ పోర్టులో ప్రధాని మోడీ ప్రోటోకాల్ పక్కనబెట్టి పుతిన్‌కు స్వాగతం పలికారు. పుతిన్ పర్యటనను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. పుతిన్ విమానం ఢిల్లీలో ల్యాండ్ కావడానికి ముందు ప్రముఖ ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్ సైట్ ఫ్లైట్ రాడార్ 24 ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధికంగా ట్రాక్ చేయబడిన విమానంగా పుతిన్ ప్రయాణించిన విమానం నమోదైంది. కాగా, ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, పుతిన్ ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. ఇద్దరు ప్రపంచ నాయకులు ఇలా కలిసి ప్రయాణించడం భారత్-రష్యా స్నేహబంధం ఎంత బలంగా ఉందో చెప్పకనే చెబుతోంది. సెప్టెంబర్‌లో చైనాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశం సందర్భంగా కూడా వీరిద్దరు ఒకే వాహనంలో ప్రయాణించారు. ఇప్పుడు మాత్రం ఇద్దరు నాయకులు ప్రయాణించిన టయోటా ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్లగా, దానిని పుతిన్ కారు అనుసరించడం గమనార్హం.

పుతిన్‌కు గిఫ్టుగా భగవద్గీత

ప్రధాని నివాసంలో మోడీ, పుతిన్ మధ్య దాదాపు రెండున్నర గంటల పాటు సమావేశం జరిగింది. కీలక అంశాలపై ఒంటరిగా చర్చించారు. ఆ సమయంలో ప్రధాని మోడీ పుతిన్‌కు రష్యన్ భాషలో అనువదించిన భగవద్గీతను బహుమతిగా ఇచ్చారు. దాదాపు పదిహేను సంవత్సరాల క్రితం సైబీరియాలోని టామ్స్క్ నగరంలో ఒక కేసు నమోదైంది, ఇది భారతదేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ఇస్కాన్ ప్రచురించిన భగవద్గీత యాజ్ ఇట్ ఈజ్ రష్యన్ అనువాదంపై స్థానిక అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దానిని తీవ్రవాద సాహిత్యం అని పిలవడానికి ప్రయత్నించారు. ఆరోపణలు చాలా తీవ్రంగా ఉన్నాయి, దీనిని రష్యా తీవ్రవాద పుస్తకాల జాబితాలో చేర్చాలని కూడా ప్రతిపాదించింది. ఇప్పుడు చరిత్ర మారింది. మోడీ, పుతిన్ ఢిల్లీలో ముఖాముఖిగా కలిసినప్పుడు మోడీ ఇదే భగవద్గీతను బహుమతిగా ఇచ్చారు. ఈ బహుమతి కేవలం ఒక పుస్తకం కాదు. గతంలోని నెలకొన్న అనుమానాలు తొలగిపోయాయని, రెండు దేశాలు మునుపటి కంటే బలమైన నమ్మకం పునాదిపై నిలబడ్డాయనే సందేశం ఇది.

కోర్టు ఉత్తర్వులున్నా పట్టించుకోరా!

- 'బతుకమ్మకుంట' కట్టడాలను ఎందుకు కూల్చారు
- హైడ్రా కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 5 : హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు మరోసారి మొట్టికాయలు వేసింది. తమ ఉత్తర్వులు ఉన్న తర్వాత కూడా బతుకమ్మకుంట పరిధిలోని కట్టడాలను ఎందుకు కూల్చివేశారని ప్రశ్నించింది. స్టేటస్ కో కొనసాగించాలని జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై ఏ సుధాకర్‌రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధికరణ పిటిషన్‌పై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. ఈ విచారణకు రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యారు. తొలుత అక్టోబర్ 31వ తేదీన బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని, మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీని మీద కోర్టు మండిపడింది. తలచుకుంటే ధికరణ చర్యలు ఉంటాయని, కోర్టులో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబెడతామని వార్నింగ్ ఇచ్చింది. డిసెంబర్ 5న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందేనని తేల్చి చెప్పింది. లేకపోతే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరించింది. ఈ క్రమంలో శుక్రవారం రంగనాథ్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ బెంచ్ తమ ఉత్తర్వులు ఉన్న తర్వాత కూడా ఎందుకు కూల్చారని రంగనాథ్‌ను ప్రశ్నించింది. దీనికి వ్యర్థాలనే తొలగించామని రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా రంగనాథ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది.

ఇది పూర్తిగా ఆర్థిక సదస్సు

మొదటిపేజీ తరువాయి

ప్రదర్శించాలనే తన ఆలోచనను సీఎం వివరించారు. డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులతో కలిసి శనివారం 'గ్లోబల్ సమ్మిట్ మినిట్ టూ మినిట్' షెడ్యూల్ ను సీఎం విడుదల చేయనున్నారు.

విమానాల రద్దు నేపథ్యంలో

దేశవ్యాప్తంగా విమానాల రద్దు నేపథ్యంలో హైదరాబాద్ కు వచ్చే, వెళ్లే విమానాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పౌర విమానయాన మంత్రిత్వ శాఖతో సంప్రదించి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. తెలంగాణ దీర్ఘకాల భవిష్యత్ లక్ష్యాలు, గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా విజన్ డాక్యుమెంట్‌ను మరింత సమగ్రంగా, ముందుచూపుతో మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన సమ్మిట్ వార్ రూమ్‌ను సందర్శించి, సిద్ధతలు, సమ్మిట్ కార్యకలాపాల పురోగతిని వివరంగా సమీక్షించారు.

రెపో రేటును కుదించిన ఆర్బీఐ

మొదటిపేజీ తరువాయి

కీలక రేట్లపై తుది నిర్ణయాన్ని ప్రకటించింది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన భేటీ రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి చేర్చాలని నిర్ణయించింది. స్టాండింగ్ డిపాజిట్ సౌకర్యం ఇప్పుడు 5 శాతంగా ఉంది, మార్జినల్ స్టాండింగ్ సౌకర్యం, బ్యాంక్ రేటును 5.5 శాతానికి సవరించారు. ద్రవ్యోల్బణం మ్యూట్ అయి, వృద్ధి ఆరు త్రైమాసికాల గరిష్ట స్థాయికి చేరుకోవడంతో, ఒత్తిడి పెరుగుతోంది, అయితే ఆర్బీఐ ఇప్పటికీ ముందు జాగ్రత్త పంథాను ఎంచుకుంటుందని భావించారు. కానా, ప్యానెల్ కీలక రేట్లను ఏకగ్రీవంగా తగ్గించడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థపై 'తటస్థ' వైఖరిని కొనసాగించింది. ఎంపీసీ కూడా తటస్థ వైఖరిని కొనసాగించాలని నిర్ణయించుకుందని సంజయ్ మల్హోత్రా అన్నారు.

వ్యవస్థలోకి దీర్ఘకాలిక ద్రవ్యత

ద్రవ్యలోటు పరిస్థితుల దృష్ట్యా, ఈ డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ రూ. 1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీల కొనుగోళ్లను, వ్యవస్థలోకి దీర్ఘకాలిక ద్రవ్యతను ప్రవేశపెట్టడానికి 5 బిలియన్ డాలర్ల మూడు సంవత్సరాల కొనుగోలుఅమ్మకపు స్వాప్‌ను నిర్వహిస్తుంది. ప్రధాన ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గిందని, మునుపటి అంచనాల కంటే సాఫ్ట్‌గా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరానికి ఎంపీసీ తన ద్రవ్యోల్బణ అంచనాలను 0.6 శాతం కోసి రెండు శాతానికి తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక యేడు క్యూ3, క్యూ4 కోసం ద్రవ్యోల్బణ అంచనాలు ఇప్పుడు వరుసగా 0.6 శాతం, 2.9 శాతంగా ఉన్నాయి. రెపో రేటును 5.5 శాతం వద్దే ఉంచారు. ఎలాంటి మార్పులు చేయలేదు. ద్రవ్యోల్బణం తీవ్రంగా తగ్గిందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు, ఇది ఓదార్పునిస్తుంది కానీ వైఖరిని మార్చడానికి ఇంకా సమయం రాలేదని చెప్పారు. అయితే, డిసెంబర్ సమావేశం మరింత అనుకూలమైన ఫలితం వచ్చింది, చివరకు 25 బేసిస్ పాయింట్ల రేటు తగ్గింపు పట్టికలో ఉండవచ్చనే అంచనాలను పెంచింది.

ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- బీసీల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్య
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జాగృతి జనంబాట

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్/ కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనేక ప్రాంతాలను సందర్శించారు. గాజులరామారం క్రాస్ రోడ్డులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆమె అనంతరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. 25 ఏళ్లుగా ఇక్కడ 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తామని ప్రతి ఎమ్మెల్యే వాగ్దానం చేస్తున్నా, ఎవరూ అమలు చేయలేదని ఆమె విమర్శించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఎగ్జామ్ నిర్వహించినా ఇప్పటి వరకు ఫలితాలు ఇవ్వలేదని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియారిటీ ప్రకారం వెయిటేజ్ ఇవ్వాలని, ఏఎన్ఎంలకు జీతాలు సమయానికి చెల్లించాలని, వాగ్దానం చేసిన ట్యాబ్లు ఇవ్వకుండా అర్ధరాత్రికీ రిపోర్టులు కోరడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

తరువాత మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లాలోని రెండో అతిపెద్ద పరికి చెరువును పరిశీలించిన కవిత, 62 ఎకరాలుగా ఉన్న చెరువు ఇప్పుడు 16 ఎకరాలకు కుంచించుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పరిరక్షణ కోసం స్థానికులు ఎన్నో కేసులు వేసినా, రాజకీయ మేనేజ్‌మెంట్‌తో చెరువును మింగేశారని ఆమె ఆరోపించారు. ఎఫ్టీఎల్ రాళ్లను రియల్ ఎస్టేట్ మాఫియా భయపడకుండా తొలగించిందని, ఎఫ్టీఎల్‌లోనే ఇళ్లు నిర్మాణం జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. ఇక్కడి ఎమ్మెల్యే పార్టీల మార్పులతో చెరువు కబ్జాలు జరిగాయని ఆమె వ్యాఖ్యానించారు. హైడ్రా కమిషనర్ వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చాలని, పేదల ఇళ్లు మాత్రమే కాదు, పెద్దల ఇళ్లు అయినా కూల్చాలనే సందేశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. పరికి చెరువును కాపాడేందుకు తాను ముందుండి పోరాడతానని ఆమె ప్రకటించారు. కుత్బుల్లాపూర్‌లోని సూరారం కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కవిత, అనంతరం మల్లంపేటలో తెలంగాణ జాగృతిలో చేరిన స్థానిక యువకులు, మహిళలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. చర్చి గాగిల్లాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించి, పనులు పూర్తి కాకపోవడంతో చిన్న రేకుల ఇండ్లలో ఉంటున్న పేదల సమస్యలను తెలుసుకున్నారు.

సాయి ఈశ్వర్ చారికి నివాళి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి భౌతిక ఖాయానికి నివాళులర్పించేందుకు కవిత తన కార్యక్రమాలను రద్దు చేసుకొని జగద్గిరిగుట్టకు చేరుకున్నారు. ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఓదార్చిన ఆమె, బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై యువకుడు ఈ చర్యకు పాల్పడ్డాడని బాధ వ్యక్తం చేశారు. పోరాటం ద్వారా రిజర్వేషన్లు సాధించుకోవచ్చని, ప్రాణత్యాగం సరైన మార్గం కాదని ఆమె స్పష్టం చేశారు. బీసీ బిల్లు రాష్ట్రపతివద్ద ఉన్నదని, ప్రజా ఉద్యమాల ద్వారా అది సాధ్యమవుతుందని తెలిపారు. ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం ఇల్లును నిర్మించి ఇవ్వాలని, ఆయన తమ్ముడికి ఉద్యోగం కల్పిస్తే కుటుంబం తిరిగి నిలబడగలదని పేర్కొన్నారు. స్వర్ణకారుల సమాజం ఎల్లప్పుడూ తమ లక్ష్యాలపట్ల కట్టుబడి ఉంటుందని, తెలంగాణ ఉద్యమంలో కూడా ఈ వర్గం తమ వంతు త్యాగాలు చేసిందని ఆమె గుర్తుచేశారు. ఈశ్వర్ చారి మరణం దురదృష్టకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కవిత ఆకాంక్షించారు.

బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో సాయి ఈశ్వర్ బలైపోవడం తీవ్రంగా కలిచివేసింది. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎప్పటికీ క్షమించదు. ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యే. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలి.
- మాజీ మంత్రి హరీశ్‌రావు

వెయ్యికి పైగా ఇండిగో విమానాల రద్దు

మొదటిపేజీ తరువాయి

విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయం తలెత్తిందని, రద్దయిన విమానాల పాసింజర్లు ఎయిర్‌పోర్టులకు రావద్దని, మరిన్ని ఇబ్బందులకు గురికావద్దని కోరారు. గత కొద్ది రోజులుగా ఎయిర్‌లైన్స్‌లో నిర్వహణాపరమైన అవాంతరాలు తలెత్తాయని, అప్పట్నించి సమస్య తీవ్రమైందని, ఈరోజు మరింత తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు. వెయ్యికి పైగా విమానాలు రద్దయ్యాయని శుక్రవారం ఒక వీడియో సందేశంలో ఎల్బర్స్ తెలిపారు. ఐదు నుంచి పది రోజుల్లో పూర్తిస్థాయి ఆపరేషనల్ రికవరీ జరగవచ్చని అంచనా వేస్తున్నామని ఎల్బర్స్ చెప్పారు. క్రమంగా డిసెంబర్ 10 నుంచి 15వ తేదీలోపు సర్వీసులు యథాపూర్వ పరిస్థితికి వస్తాయన్నారు. ప్రయాణికులు ఎప్పటికప్పుడు ఫ్లైట్ అప్డేట్స్‌ను తెలుసుకోవాలని సూచించారు. విమాన సర్వీసుల్లో జాప్యం, రద్దు కారణంగా కస్టమర్లు కలిగిన అసౌకర్యంపై క్షమాపణ తెలిపారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికుల ఆందోళన

ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 ఇండిగో విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 సర్వీసులు ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసులను రద్దు చేయడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ఇన్ అయిన తర్వాత విమానాల రద్దు సమాచారం ఇవ్వడంపై ఎయిర్ పోర్టులో నిరసన తెలిపారు. మరోవైపు విశాఖపట్నం నుంచి వెళ్లే 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నైకు వెళ్లాల్సినవి కూడా ఉన్నాయి.

ఇది ప్రభుత్వ నియంతృత్వపు మోడల్ ఫలితం: రాహుల్‌గాంధీ

ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమానాల రద్దు అంశంపై స్పందిస్తూ ఇది ప్రభుత్వపు నియంతృత్వపు మోడల్ ఫలితమని వ్యాఖ్యానించారు. న్యాయమైన పోటీ లేకపోవడం వల్లే ఇటువంటి గందరగోళం ఏర్పడిందని ఆయన విమర్శించారు. రాజ్యసభలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) ఎంపీ ప్రియాంకా చతుర్వేది నిబంధన 180కింద నోటీసు ఇవ్వడంతో పాటు పౌర విమానయాన మంత్రిత్వశాఖ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. వేలాది మంది ప్రయాణికుల భద్రత, సౌకర్యం ప్రమాదంలో పడటం అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు.

ఓయూ పనుల్లో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యం

- చారిత్రక భవనాలను సంరక్షిస్తూనే నూతన భవనాల నిర్మాణం
- ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి పనులపై తుది నిర్ణయం
- ఓయూ అభివృద్ధి పనులపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- 10న యూనివర్సిటీని సందర్శించనున్న ముఖ్యమంత్రి

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: ఉస్మానియా యూనివర్సిటీలో (ఓయూ) చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, బోధన సిబ్బంది అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఓయూ అభివృద్ధి పనులపై తన నివాసంలో ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. యూనివర్సిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తొలుత అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం పనులకు సంబంధించిన వివిధ మోడళ్ల పవర్ పాయింట్ ప్రజంటేషన్స్‌ను సీఎం వీక్షించారు. హాస్టల్ భవనాలు, రహదారులు, అకడమిక్ బ్లాక్స్, ఆడిటోరియం నిర్మాణాలకు సంబంధించి పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలోని అటవీ ప్రాంతంలో పనులకు అర్బన్ ఫారెస్ట్రీ నిధులు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం సూచించారు. యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికే ఉన్న జల వనరులను సంరక్షిస్తూనే నూతన జల వనరుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. హాస్టల్, అకడమిక్ భవనాల నిర్మాణం విషయంలో వంద మంది విద్యార్థులుంటే అదనంగా మరో పది శాతం విద్యార్థులకు వసతులు ఉండేలా చూడాలని సీఎం తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని చారిత్రక, వారసత్వ భవనాలను సంరక్షించాలని సీఎం సూచించారు. చారిత్రక ప్రాధాన్యం లేని పురాతన భవనాలకు భారీ మొత్తాలు వెచ్చించి మరమ్మతులకు చేసే బదులు నూతన భవనాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ పాత్‌లతో పాటు ప్రతి పనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం తెలిపారు. ఉస్మానియా విద్యార్థుల పోరాట స్ఫూర్తి ప్రతిబింబించే చిహ్నాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీని ఈ నెల 10న సందర్శించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అకడమిక్ బ్లాక్‌లు, హాస్టళ్లను పరిశీలిస్తానని సీఎం తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధి పనులకు సంబంధించి విద్యార్థులు, బోధనా సిబ్బంది అభిప్రాయాలు స్వీకరించాలని సీఎం అధికారులకు సూచించారు. వారి అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ ఈ నెలాఖరు నాటికి అభివృద్ధి ప్రణాళికలపై తుది నిర్ణయం ఖరారు కావాలని సీఎం తెలిపారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట ఆర్థిక వ్యవస్థగా దూసుకెళ్తున్న 'తెలంగాణ'

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదిక
- సీఎం రేవంత్‌కు సోనియాగాంధీ అభినందన

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే పటిష్ట ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంగా తెలంగాణ దూసుకెళ్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ సందేశం పంపారు. దేశంలోనే అన్ని రంగాల్లో తెలంగాణ ముఖ చిత్రాన్ని నిలుపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషిచేస్తున్నారంటూ అభినందనలు తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కీలక భూమిక పోషిస్తుందని సోనియా గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనుండడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక, ప్రాముఖ్యమైన ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కాదల్చిన వారికి ఈ సమ్మిట్ ఒక వేదికగా అందిస్తుందని ఆమె తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు సమ ప్రాధాన్యం ఇస్తూ మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా గాంధీ ఈ లేఖలో ప్రస్తావించారు. తెలంగాణలోని మానవ వనరులు, సహజ వనరులు, ప్రజల వ్యాపార నైపుణ్యం, అంతర్జాతీయ ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని ఆమె తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలకు సీఎం రేవంత్ దారుణ మోసం

- అందుకే ఈశ్వరాచారి అనే యువకుడి బలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 5 : బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు.పంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం

ప్రతిపక్షం, అమరావతి, డిసెంబర్ 5: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు.

జార్ఖండ్ సీఎంకు భట్టి ఆహ్వానం

గ్లోబల్‌సమ్మిట్‌కు హాజరు కావాలని జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం సాయంత్రం జార్ఖండ్ సీఎం నివాసం లో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్‌సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం హేమంత్ సోరెన్ కు అందజేశారు. నీతి అయోగ్‌సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్‌సమ్మిట్లో ఆవిష్కరించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జార్ఖండ్ సీఎం కు వివరించారు.

స్వయం సమృద్ధి పల్లెలే తెలంగాణ బలం

- మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది
- తెలంగాణ పల్లెల్లో మంచిరోజులు వస్తాయి
- బీఆర్ఎస్‌అధినేత కేసీఆర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో హైదరాబాద్/ సిద్దిపేట, డిసెంబర్ 5: మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట కొత్త సర్పంచులను శుక్రవారం కేసీఆర్ శాలువాలతో సత్కరించారు. గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందంటూ ప్రజలు వ్యక్తం చేసిన ఆవేదనపై స్పందించిన ఆయన "కష్టాలు తాత్కాలికం.. మళ్లీ తెలంగాణ పల్లెల్లో మంచిరోజులు తప్పక వస్తాయి. స్వయంశక్తితో పల్లె అభివృద్ధిని కొనసాగించాలి" అని కేసీఆర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎర్రవెల్లి, నర్సన్నపేట కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన గజ్వేల్ నియోజకవర్గంలోని దత్తత గ్రామాలు కావడంతో గ్రామస్థులను పేరు పేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతులు, పంటల పరిస్థితిపై గ్రామస్తులు కేసీఆర్‌కు వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితులు దిగజారినట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ మాట్లాడుతూ, "కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుంది. అప్పటి వరకు స్వయంశక్తితో గ్రామాల అభివృద్ధిని కొనసాగించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎర్రవెల్లి సర్పంచి నారన్నగారి కవితా -రామ్మోహన్ రెడ్డి దంపతులు, ఉపసర్పంచి ఎడ్మ సబితా -కరుణాకర్ దంపతులు, నర్సన్నపేట సర్పంచి గిలక బాల నర్సయ్య, ఇద్దరు గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

హిల్ట్ పాలసీపై
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు

హైకోర్టు నోటీసులు

- తదుపరి విచారణ 29కి వాయిదా

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబరు 5: హిల్ట్ పాలసీపైతెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ఫైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి సీఎం లక్ష విరాళం

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ నివాసంలో సైనిక్ వెల్ఫేర్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ముఖ్యమంత్రి లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంతో 'బోల్డ్ అండ్ బ్రేవ్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్, కెప్టెన్ శ్రీనేష్ కుమార్, కెప్టెన్ నరోత్తమ్ రెడ్డి, కెప్టెన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సినిమాలు వినోదంలో ఓ భాగం మాత్రమే. పిల్లలు ఆ సినిమాల పిచ్చిలో పడకుండా చూడాలి. గతంలో చదువుల కోసం దాతలు వందల ఎకరాలు దానమిచ్చారు. నేడు ఉన్న స్థలాలు దోచుకుపోయే పరిస్థితి ఉంది. స్కూళ్లకు గ్రౌండ్స్ లేకపోవడం విచారకరం. సోషల్ టీచర్ చెప్పిన పాఠాలు నా గుండెలో నాటుకుపోయాయి. అవే నాలో సామాజిక బాధ్యతను పెంచాయి.

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

హిడ్మాది ఎన్‌కౌంటర్ కాదు.. హత్య

- దీనిపై విచారణ జరిపించాలి.. మావోయిస్టుల లేఖ

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: హిడ్మా ఎన్‌కౌంటర్‌పై విచారణ జరపాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో లేఖ విడుదలయ్యింది. కలప వ్యాపారుల ద్రోహం వల్లే హిడ్మా, శంకర్ దొరికిపోయారన్న మావోయిస్టులు లేఖలో తెలిపారు. కామ్రేడ్స్ హిడ్మా (మారేడుమిల్లి), కామ్రేడ్ శంకర్ (రంపాచోడవరం) హత్యలపై న్యాయ విచారణ జరిపించి, దోషులకు కఠిన శిక్షలు విధించేందుకు ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో ఈ లేఖను విడుదల చేసింది. కామ్రేడ్ హిడ్మా హత్యకు కామ్రేడ్ దేవజీ కారణమని, మనీష్ కుంజాం, సోనీ సోడి ద్వారా ఇచ్చిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం అంటూ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ హిడ్మాను, అతనితో పాటు మరో 5 మంది కామ్రేడ్లను ఆంధ్రప్రదేశ్ పోలీసులు నవంబరు 15న అరెస్టు చేశారు. ఆ తర్వాత మూడు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి చంపేశారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆ లేఖలో మావోయిస్టు పార్టీ లేఖలో డిమాండ్ చేసింది. "కామ్రేడ్ హిడ్మా అక్టోబరు 27న విజయవాడకు చెందిన ఒక కలప వ్యాపారితో చికిత్స కోసం విజయవాడకు వెళ్లారు. ఆ తర్వాత మరి కొంతమంది కామ్రేడ్లు వెళ్లారు. కామ్రేడ్ హిడ్మాతో సహా 6 మంది కామ్రేడ్లను పోలీసులు హత్య చేసి, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు తప్పుడు కథను అల్లారు" అని మావోయిస్టులు లేఖలో ఆరోపించారు. ఈ మేరకు రెండు సంఘటనలలో మా కామ్రేడ్లను బయటకు తీసుకెళ్లిన వ్యక్తులను, ఈ మొత్తం హత్య వెనుక ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అడవుల్లోని 50 మంది గిరిజనులకు సంబంధించిన వ్యాపారి, అదే జిల్లాలోని ఐటిడిఎకు చెందిన కారు డ్రైవరు, విజయవాడకు చెందిన ఒక కలప వ్యాపారి, విజయవాడకు చెందిన ఓ డాక్టర్ తదితరులందరినీ విచారించాలి. ఈ హత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం." అని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ లేఖలో డిమాండ్ చేసింది.

విచారణ జరపాలని డిమాండ్..

ఈ హత్యకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల ఇంటెలిజెన్స్ ఏజెన్సీల హస్తం స్పష్టంగా తెలుస్తోందని మావోయిస్టులు తెలిపారు. కేంద్రం, రాష్ట్రాల ఇంటెలిజెన్స్ ఏజెన్సీల ఆదేశాల మేరకు ఈ కామ్రేడ్స్ హిడ్మా, శంకర్ మొత్తం 13 మంది కామ్రేడ్లను అరెస్టు చేసి ఈ నకిలీ ఎన్‌కౌంటర్లను సృష్టించి హత్య చేశారని స్పష్టమవుతోందన్నారు. ఈ హత్యలకు కేంద్ర ప్రభుత్వంలోని పెద్ద అధికారులు బాధ్యులని, ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి విదేశీ కాపలాదారులు సహకరించారని లేఖలో పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరగాలని కోరారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మావోయిస్టులకు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ నివాళులు అర్పించింది. వారి పోరాటం వృథా పోదని, వారి బాటలో నడుస్తామని లేఖలో స్పష్టం చేశారు. మరోవైపు ఈ లేఖను ఇంటెలిజెన్స్ వర్గాలు విశ్లేషిస్తున్నారు. లేఖ ఎప్పుడు విడుదలైంది, ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై నిఘా వర్గాలు సమాచారం సేకరిస్తున్నాయి.



ముగిసిన హెచ్‌ఎండీఏ ప్లాట్ల వేలం

- మొత్తం ఆదాయం రూ.3,862.8 కోట్లు

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) తన భూవేలంపాట్ల తాజా దశను విజయవంతంగా పూర్తి చేసింది. మోనిటైజేషన్ కార్యక్రమంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. 1.98 ఎకరాల గోల్డెన్ మైల్ స్థలాన్ని కోయిస్ ((సీఓఈయుఎస్) ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక్క ఎకరాకు రూ. 77.75 కోట్లకు పాట పాడి దక్కించుకుంది. .దీంతో వేలంపాట్ల ద్వారా హెచ్‌ఎండీఏకు మొత్తం ఆదాయం రూ.3,862.8 కోట్లకు చేరింది. మెట్రోపాలిటన్ ప్రాంతంలో సముచిత స్థలాలకు ఉన్న డిమాండ్ ఏంటో ఇట్టే అర్థం అవుతోంది.ఈ వేలంపాట్ల కార్యక్రమానికి ట్రాన్సాక్షన్ సలహాదారులుగా కుష్మాన్ అండ్ వేక్‌ఫీల్డ్, అలాగే ఎంఎస్‌టీఎస్ ఈఆక్షన్ ప్లాట్‌ఫామ్ మద్దతు అందించాయి. మొత్తం సిరీస్‌లో పారదర్శక, పోటీప్రధాన, సమర్థవంతమైన బిడ్డింగ్ ప్రక్రియను వీరు నిర్ధారించారు.

ఓపెన్ వాయిస్

'బంగారం' మరింత ప్రియమే!

బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ యేడాది ఇప్పటివరకు 53 శాతం పెరిగాయి. 2026లో 15 నుంచి 30 శాతం మధ్య పెరగవచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది. అమెరికా టారిఫ్‌లతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వేళ పసిడిలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి.ఇన్వెస్టర్లు దీనిపై ఆసక్తి చూపడంతో పాటు పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా బంగారం కొనుగోళ్లు చేస్తున్నాయి. అలాగే, ఆయా దేశాల బ్యాంకులు కీలక వడ్డీ రేట్లపై తీసుకున్న నిర్ణయాలు బంగారం ధరలు పెరిగేందుకు దోహదం చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధానపర నిర్ణయాలు విజయవంతమైతే బంగారం ధరలు తగ్గుముఖం పట్టవచ్చని డబ్ల్యూజీసీ చెప్పింది. ప్రపంచ ఆర్థిక అస్థిరత, ద్రవ్యోల్బణం, భౌగోళిక ఉద్రిక్తతలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను కుదిపేశాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక లేదా రాజకీయ అనిశ్చితి పెరిగినప్పుడల్లా, ప్రజలు తమ డబ్బును సురక్షితంగా ఉంచుకోవడానికి చూస్తారు. అటువంటి పరిస్థితిలో, బంగారాన్ని ఎల్లప్పుడూ సురక్షిత స్వర్గధామంగా భావిస్తారు. అందుకే వ్యక్తులు, సంస్థలు స్టాక్ మార్కెట్ తిరోగమనం కంటే బంగారం మీదనే నమ్మకం ఉంచుతున్నారు. మొదటి ప్రధాన కారణం ద్రవ్యోల్బణం. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు, డబ్బు విలువ తగ్గడం ప్రారంభమవుతుంది. అందువల్ల, పెట్టుబడిదారులు తమ డబ్బును బంగారం వంటి స్థిర ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. తద్వారా వారి పొదుపు విలువ తగ్గదు. అందుకే బంగారం డిమాండ్ పెరుగుతూనే ఉంటుంది. మరో ప్రధాన కారణం కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు. గత కొన్ని సంవత్సరాలుగా, అనేక దేశాలలోని కేంద్ర బ్యాంకులు తమ విదేశీ మారక నిల్వలలో బంగారం వాటాను పెంచుకున్నాయి. ఉదాహరణకు, భారతదేశం, చైనా, రష్యా, టర్కీ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలు డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి నిరంతరం టన్ను చొప్పున బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. మూడవ కారణం ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతలు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, చైనా-అమెరికా వాణిజ్య వివాదం, మధ్యప్రాచ్యంలో అస్థిరత వంటి పరిస్థితులు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బంగారం వైపు మళ్లించాయి. 2008 మాంద్యం అయినా లేదా 2020 మహమ్మారి అయినా, ప్రతి సంక్షోభ సమయంలోనూ బంగారం సురక్షితమైన పెట్టుబడిగా నిరూపించబడిందని చరిత్ర చూపిస్తుంది. స్టాక్ మార్కెట్ అస్థిరంగా ఉన్నప్పుడు, ప్రజలు బంగారాన్ని నమ్మకమైన ఆస్తిగా భావిస్తారు. కేంద్ర బ్యాంకులు కూడా తమ కరెన్సీ స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. సగటు భారతీయుడికి, బంగారం కేవలం పెట్టుబడి మాత్రమే కాదు, సంప్రదాయం, భద్రత, ప్రతిష్టకు చిహ్నం. ధర పెరుగుదలలో ఈటీఎఫ్‌లు కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్లు వివరించింది. ఈ విధానంలో భారీగా పసిడిని కొనుగోలు చేస్తున్నారని చెప్పింది. గ్లోబల్‌గా బంగారం ఈటీఎఫ్‌లలోకి సుమారు రూ.6,93,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పింది. బంగారం ధరలు పెరగడానికి, తగ్గడానికి చాల అంశాలు తోడవుతాయి. ప్రపంచ రాజకీయ పరిస్థితులు సహా డాలరుతో రూపాయి విలువ కూడా బంగారం ధరల పై ప్రభావం చూపుతాయి. మరోవైపు ఈ యేడాది మొత్తంగా చూస్తే బంగారం ధర భారీగా పెరిగింది. బంగారంతో పాటు వెండి కూడా కేజీ ధర లక్షకి చేరువలో ఉండగా, ప్రస్తుతం రెండు లక్షలకి దగ్గరలో కొనసాగుతోంది. బంగారం కొనేందుకు చూస్తున్న కస్టమర్లకి ప్రస్తుతం ఈ యేడాది చివరిలో బంగారం ధరలలో పెద్దగా మార్పు ఉండబోదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే వచ్చే యేడాది ఈ స్థాయికి బంగారం, వెండి ధరలు చేరుకుంటాయోనని అంచనా వేస్తున్నారు. భారతీయ పెట్టుబడిదారులకు బంగారం ఒక దీర్ఘకాలిక ఆస్తిగా మిగిలిపోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు ఉన్న.. డిమాండ్ స్థిరంగా ఉంది. భవిష్యత్‌లో కూడా బంగారం ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు మరింత పెరగవచ్చని అంచనా వేసింది.

ప్రతిపక్షం
హైదరాబాద్,
శనివారం
06.12.2025

కవిత, రేపటి తెలంగాణ రాష్ట్ర భవిత

ఒడిని కూడా బడిగా మార్చి ఉపాధ్యాయురాలిగా విద్యాబుద్ధులు నేర్పిన సావిత్రీబాయి కవిత రూపంలో ఉన్నది. 'ఆడది అంటే అబల కాదు ఆదిశక్తి, స్వరూపిని' అని మహిళలపై అమానుషాలను ఖండించి సబలగా నిలబడింది కవిత. 'యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అంటారు. స్త్రీ ని ఎక్కడైతే పూజిస్తారో ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అంటారు. అలాంటి కర్మ భూమి నా దేశం. ఇలాంటి నేలన ఒక స్త్రీ మూర్తికి బీఆర్ఎస్ లో జరిగిన అవమానం కుట్రదారులు చేసిన ద్రోహంతో ఆ పార్టీలో మహిళలకు ఇచ్చే గౌరవం, ప్రాధాన్యత కవిత విషయంలో తేటతెల్లం అయ్యింది.

డా. నలమాస శ్రీకాంత్ గౌడ్
88866 66006

మహాభారతంలో అవమానాన్ని, రామాయణంలో అనుమానాన్ని, మనుస్మృతిలో ఆంక్షలను, ఈ కలియుగంలో వివక్షలను భరిస్తూ తన అస్థిత్వాన్ని నిలుపుకోవడం మహిళకు ఎంతకష్టం. నివురు గప్పిన నిప్పులా రగులుతున్న లక్ష్య సాధనకు కట్టుబాట్ల సంకెళ్లను తెంపుకొని, అవమానాలను దాటుకొని, అనుమానలను నివృత్తి చేసుకుని వివక్షను భరిస్తూ కుట్రలను కుతంత్రాలను పటా పంచలు చేస్తూ ఒక మహిళ రాణించటానికి, రేపటి భానుడై ఉదయించటానికి పోరాటమే శరణ్యమవుతున్నది. కల్వకుంట్ల కవిత ప్రస్థానం ఇలాగే సాగుతున్నది. సొంతం అనుకున్న పార్టీ, నా అనుకున్న కుటుంబ సభ్యులు, వారి అస్తిత్వాలకోసం, అధికారం కోసం ఆడబిడ్డ మీద అనేక కుటిల ప్రయోగాలు చేసి రాజకీయ వికృత క్రీడలో అదృశ్య అస్త్రాలుగా మారి బలవంతంగా కేసీఆర్ కు పేగు బంధాన్ని దూరం చేశారు. పార్టీతో ఇరవై ఏండ్ల బంధాన్ని బలవంతంగా పాతర వేసి పార్టీ నుండి కవితను బయటకు పంపారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ ఓ కుట్రదారుడి కబంధ హస్తాలలో చిక్కుకుపోయి ఉన్నది. తన పని తాను చేసుకుంటూ జనం కోసం జనం సమస్యల కోసం నడుం బిగించి జనంలోకి వెళ్లింది కవిత. జనం బాటలో కవితకు వస్తున్న స్పందనతో వెన్నులో వణుకు పుట్టిన ఈ కుట్రదారులే పెయిడ్ వర్కర్లతో సామాజిక మాధ్యమాలలో వెర్రి పోస్టులు పెట్టించి కవితను పలచన చేయాలని కౌరవ సైన్యంలా దాడి చేస్తున్నారు.

దొంగ సాకులు చేసే ప్రయత్నం

'పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తుంటేనే మేము చర్యలు తీసుకున్నాం' అని దొంగ సాకులు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమయంలో కొన్ని కఠోర వాస్తవాలు ప్రజలకు, తెలంగాణ సమాజానికి తెలియాల్సిన అవసరం ఉన్నది. కవిత తన తండ్రికి రాసిన లేఖ లీకు మొదలు, జరిగిన పరిణామాలు, ప్రకంపనలు కవిత విషయంలోనూ పార్టీ ఏం దిద్దుబాటు చర్యలు తీసుకుందో బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి. దిద్దుబాటు చర్యలు లేకపోగా కవితను రెచ్చగొట్టేలా తన సహనం ఆత్మగౌరవం దెబ్బ తినేలా జగదీశ్వర్ రెడ్డితో 'ఆమె గురించి మాట్లాడడం సమయం వేస్ట్' అని పలచన చేసి మాట్లాడించింది ఎవరు? మేధావి ముసుగులో తిరుగుతున్న వి. ప్రకాష్ తో కవిత వ్యక్తిగత జీవితం మీద దాడి చేయించింది ఎవరు? పోనీ పార్టీకి తెలియకుండా జరిగిందని ఒక్క క్షణం అనుకుందాం, మరి పార్టీ ఎందుకు స్పందించలేదో జవాబు చెప్పాలి. ఒక బెస్ట్ పార్లమెంటేరియన్, ఒక ఎమ్మెల్సీ పైన తీన్మార్ మల్లన్న అసహ్యంగా మాట్లాడినప్పుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, మహిళా నాయకులు ఎందుకు స్పందించలేదో బీఆర్ఎస్ సమాధానం చెప్పగలదా? తెలంగాణ అనే ఒక బలమైన కాజ్ తో ఉద్యమించిన పార్టీ తెలంగాణ అనే పదాన్ని దూరం చేసుకుంటే అక్షేపించటం కవిత చేసిన తప్పా? కేవలం కొంతమంది గుత్తాధిపత్యం కాకుండా కేసీఆర్ తో అందరికి

యాక్సెస్ ఉండాలని కోరుకోవటం కవిత చేసిన తప్పా? కేసిఆర్ కండ్లకు గంతలు కట్టి కొంతమంది నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని వారి గురించి మాట్లాడి ప్రక్షాళన చేసుకోవాలి అని తెలియచేయటం కవిత చేసిన తప్పా? వ్యక్తులను విమర్శిస్తే వ్యవస్థ నుండి బలవంతంగా ప్రణాళికాద్ధంగా కవితను నెట్టి వేసిన మాట వాస్తవం కాదా? కవిత అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు దొంగ దారిలో కార్మిక చట్టాలను కూడా గౌరవించకుండా జనరల్ బాడీ మీటింగ్ పెట్టి టీబీజికేఎస్ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి కవితను కుట్రలకు పాల్పడి తొలగించింది ఎవరు? ఇవ్వన్నీ చేసి 'కవిత ఎవరి చేతిలోనో పావుగా మారింది' అని సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ శునకానందం పొందుతున్నది వాస్తవం కాదా? అందుకే కవిత బీఆర్ఎస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు అని నొక్కి చెప్పారు. దాన్ని నిజం చేస్తూ కవితను బయటకు పంపి జబ్బలు చరుచుకుంటున్న కుట్రదారులకు నిద్ర లేని కాల రాత్రులను మిగుల్చుతూ జనంబాట పట్టి కవిత జనంలోనే ఉంటున్నారు. నాడు పార్లమెంట్ ఎన్నికలలో కేసీఆర్ ను ఎదుర్కోలేక బీజేపీ కేంద్రం ఆడిన రాజకీయ వికృత క్రీడలో చెయ్యని నేరానికి కవిత ఆరు నెలల జైలు జీవితాన్ని ఎదుర్కొన్నారు. పార్టీ కోసం, నాయకుని కోసం అంతటి కష్టాన్ని అనుభవించిన నాయకురాలు కవిత. త్యాగం కవితదైతే.. భోగం ఇంకొకరిదిలా బీఆర్ఎస్ రాజకీయాలు మారిపోయాయి.

కేసీఆరే స్వయంగా చెప్పినా

కేసీఆరే స్వయంగా బయటకొచ్చి 'ఇది రాజకీయ ప్రేరేపిత కేసు, ఇందులో మన్ను కూడా లేదు నా బిడ్డ కడిగిన ముత్యంలా బయటకు వస్తది' అని అన్నారు. నాడు వారు చేసిన వాఖ్యలను కూడా ధిక్కరించే ధైర్యం ఈరోజు నిరంజన్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డికి మిగితా కొంతమంది నాయకులకు ఎక్కడినుండి వచ్చిందంటే, కేసీఆర్ నాయకత్వం నుండి చేజారిపోయి హరీశ్ రావు చెప్పు చేతలలోకి పోయిన నాయకులే ఈరోజు కవిత గురించి మాట్లాడుతున్నరు. అంటే బీఆర్ఎస్ ఎవరి చేతిలోకి వెళ్లి పోయిందో ప్రజలు తెలంగాణ సమాజం అవగతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఇన్ని అవాంతరాలు తనకు సృష్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నా వెరవకుండా నమ్ముకున్న ప్రజల కోసం మొక్కవోని విశ్వాసంతో కవిత తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. సృష్టిలో చలనం ఉన్నది ఏది ఆగిపోకూడదు. పారే నది, వీచే గాలి, ఊగే చెట్టు, ఉదయించే సూర్యుడు, అనుకున్నది సాధించాలి. నీలో ప్రవహిస్తున్న రక్తంతో సహా ఏది ఆగిపోకూడదు అన్న మహాకవి శ్రీ శ్రీ మాటలు స్ఫూర్తిగా జనంలోకి వెళ్లి జన నాయకిగా మారి ప్రజల గొంతుక అయ్యి ప్రశ్నిస్తున్నది కవిత. రాజకీయ ప్రాతినిధ్యం జాగృతికి లేక పోయినా, ప్రజా ప్రాతినిధ్యం వహిస్తూ ఉద్యమకారులకు, రైతులకు, నిరుద్యోగులకు, ఉద్యగులకు, మహిళలకు విద్యార్థులకు, కార్మిక, శ్రామిక వర్గాలకు భరోసానిస్తూ అన్ని వర్గాలను కలుపుకుంటూ జనం బాట ద్వారా తాను అనుకున్న లక్ష్య సాధన కోసం, కాంగ్రెస్ పాలనలో పొక్కిలై పోయిన తెలంగాణ ప్రజల, బీసీల బ్రతుకుల్లో వెలుగు దివ్వెల దారి చూపెడుతున్నది కవిత అక్క. నిరుద్యోగులలో కవిత అంటే ఒక భరోసా, ఉద్యమకారుల్లో కవిత అంటే ఒక ధైర్యం, మహిళలకు మనో ధైర్యం నింపుతూ రేపటి రాష్ట్ర భవిత అయి నడుస్తున్నది.

మహిళ అంటేనే ఓ చైతన్య దీప్తి

ఒడిని కూడా బడిగా మార్చి ఉపాధ్యాయురాలిగా విద్యాబుద్ధులు నేర్పిన సావిత్రీబాయి కవిత రూపంలో ఉన్నది. 'ఆడది అంటే అబల కాదు ఆదిశక్తి, స్వరూపిని' అని మహిళలపై అమానుషాలను ఖండించి సబలగా నిలబడింది కవిత. 'యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అంటారు. స్త్రీ ని ఎక్కడైతే పూజిస్తారో ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అంటారు. ఇలాంటి నేలన ఒక స్త్రీ మూర్తికి బీఆర్ఎస్ లో జరిగిన అవమానం కుట్రదారులు చేసిన ద్రోహంతో ఆ పార్టీలో మహిళలకు ఇచ్చే గౌరవం, ప్రాధాన్యత కవిత విషయంలో తేటతెల్లం అయ్యింది. దేవతలు లేని చోట దయ్యాలే ఉంటాయి అన్నట్టుగా బీఆర్ఎస్ పార్టీ దిన దిన గండంగా రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి లు దాపూరించాయి. ఇక ముందున్న లక్ష్యం ఒక మహిళగా ఈ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చి వీరి అహంకారాన్ని నేల రాయాలి. అది కవితకే సాధ్యమని విశ్లేషకులు జనం నమ్ముతున్నారు.

(వ్యాస రచయిత తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)

అణగారిన వర్గాలకు సినిమాలో స్థానం?!

సంపతి రమేశ్ మహారాజ్
7989579428

భారతదేశంలో అణగారిన, అట్టడుగు కులాల కళలు, సంప్రదాయాలు, ఆచారాలు వారి సృజనాత్మక జీవనంలో భాగం. చారిత్రకంగా బహుజన వర్గాలకు వైవిధ్య సంస్కృతి, జీవనశైలి, ఆచార సాంప్రదాయాలు, పోరాటగాథలు ఉంటాయి. ఇందులో విప్లవ చైతన్యం, వీరత్వం, పోరాటం, ఆనందం వంటి విభిన్న పార్శ్వలను నాటకాలు, జానపద కళల ద్వారా ప్రజలను రంజింపచేసేవారు. ఈ సాంస్కృతిక కళారూపాలే తెలుగు సినిమాతో పాటు భారతీయ సినిమా రంగంలో విస్తరించాయి. ప్రజల బాధలు, కన్నీళ్లు, ఆనందం నుంచి పుట్టిన అనేక కళలకు గొప్ప చారిత్రక వారసత్వం ఉంది. భారతదేశం స్వభావికంగా కుట్రపూరితమైన కులభారతం. ఇందులోని అట్టడుగున ఉన్న బహుజన వర్గాలంతా ఈ దేశ మూలవాసులు. ఈ దేశ పరిపాలకులు. ఈ దేశానికి వలస వచ్చిన ఆర్య బ్రాహ్మణల అధర్మ యుద్ధంలో ఓడిన బహుజనలంతా తమ రాజుల వారసత్వ పోరాటాలను, విజయాలను, త్యాగాలను స్మరించుకోనే క్రమంలో పాటలు, సంగీతం, కథలు ఆవిర్భవించాయి. రంగస్థల వీధి నాటకాల ద్వారా మౌఖికంగా తరతరాలుగా చెప్పారు. ఇది తదుపరి వారి జీవనోపాధిగా కూడా మారింది. అందుకే నేటి బీసీ ఎస్సీ ఎస్టీలలో కళాత్మక దృక్పథం ఉంటుంది. వారి కళలే కాలానుగుణంగా ఆధునీకరించబడి సినిమా రంగంలోకి ప్రవేశించాయి. నేటి కథ కథనం అంతా సబ్బండ కులాల జీవ పుట్టుకలు. వీటిని సినిమాలో అత్యాధునిక సాంకేతికతతో ప్రేక్షకులకు చూపెడుతున్నారు. నేటి సినిమా రంగాన్ని తరిచి చూసినప్పుడు అందులోని కళాత్మకత సబ్బండ కులాల సాంస్కృతికతతో ముడిపడి ఉన్నాయి. కానీ, వీటిని అగ్రకుల ఆధిపత్య దర్శక, నిర్మాతలు, హీరోలతో సినిమాటి క్ గా మార్చి ప్రేక్షకులకు చూపెడుతున్నారు. ఇది ఒక పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా విస్తరించింది.

చిత్ర పరిశ్రమల్లో బహుజనులకు స్థానమేది?

భారతీయ సినిమా సహా తెలుగు చిత్రసీమలో కులవివక్ష స్పష్టంగా కనబడుతుంది. అగ్రకులాల నుంచి హీరోలు, దర్శకులు, నిర్మాతలు అవుతున్నారు. అణగారిన కులాలలో అక్కడక్కడ కమెడియన్లు, రౌడీల వంటి జూనియర్ ఆర్టిస్టులుగా పనిచేస్తున్నారు. దాదాపుగా టాలీవుడ్ లో ఇప్పటివరకు రెండు, మూడు కుల సమూహాలే రాణిస్తున్నాయి. అటు సినిమా రంగంలో కుమ్మరివాళ్ల కుండ, పద్మశాలీల

బట్ట, యాదవుల గొంగడి, ఎరుకలవాళ్ల బుట్ట, గిరిజనుల వైవిధ్యమైన ఆదిమ సాంస్కృతిక జీవనం, మాదిగల డప్పు వంటి ఎన్నో కళారూపాలు సినిమా రంగంలో వాడుతున్నారు. ఇవన్నీ చలన చిత్ర పరిశ్రమలోని అగ్రకుల దర్శక నిర్మాతల ఆధ్వర్యంలో మార్కెట్ అవుతున్నాయి. అసలు సినిమా రంగం అంటే ఆధిపత్య కుల సంస్కృతి, నటన, పాటలు, కథలుగా మారింది. వేల కోట్ల డబ్బులు సంపాదిస్తున్నారు. సినిమాలో దళిత బహుజన కులాలకు మాత్రం స్థానం లేదు. ఇది పేద మధ్యతరగతి కుటుంబాలు చూడలేని ఆర్థిక వస్తువుగా మారిపోయింది. ఈ క్రమంలో రవి ఐ బొమ్మ, బొప్పం వెబ్ సైట్ల పైరసీపై చర్చ జరుగుతోంది. ఆయన 21 వేల సినిమాలను పైరసీ ద్వారా ప్రేక్షకులకు ఉచితంగా చూపించారు. వీటిని గుర్తించి రవిని పోలీసులు అరెస్టు చేశారు. దీని మీద సమాజంలో అనుకూల ,ప్రతికూల వాదనలు జరుగుతున్నాయి. చట్టం దృష్టిలో ఐ బొమ్మ రవి నేరస్తుడే, కానీ, సినిమాలను ప్రజాస్వామీకరించాడనీ అతనికి ప్రజల మద్దతు పెరిగింది. సినిమాను ప్రజాస్వామికరించిన ఐ బొమ్మ రవి చేసింది సరైనదిగా కొన్ని వర్గాలు భావిస్తున్నాయి. అగ్రకుల చేతిలో ఉన్న సినిమా రంగం ప్రజాస్వామికరించపోగా సాధారణ ప్రజల రక్తం తాగుతున్న నేపథ్యంలో ఐ బొమ్మ పైరసీ ఒక చర్చనీ అంశంగా మారింది. కార్పొరేట్ సినిమా దోపిడీకి విరుగుడుగా ఐబొమ్మను భావిస్తున్నారు. ఇటీవల బాలకృష్ణ నటించిన అఖండ - 2 సినిమా టికెట్లు విపరీతంగా పెంచడంపై కూడా నెటిజన్లు ఫైర్ అవుతున్నారు.

సినిమా రంగాన్ని ప్రజాస్వామీకరించాలి

భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 యేండ్లు దాటినప్పటికీ అన్ని రంగాలలో ఇప్పటికి అగ్రకుల ఆధిపత్యమే కొనసాగుతోంది. మరి సమాజాన్ని అత్యంత క్రియాశీలకంగా ప్రభావితం చేసే సినిమాను కూడా అగ్రకులాలే శాసిస్తున్నారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం. అమెరికాలో నల్ల వాళ్లకు నలభై శాతం సినిమా రంగంలో అవకాశం కల్పించి వారి అభివృద్ధికి దోహదపడుతున్నారు. కానీ, అలాంటి ప్రజాస్వామ్యకమైన ఆలోచన భారతదేశ సినిమా రంగంలో లేకపోవడం బాధాకరం. మరోవైపు అగ్రకుల హీరోలు విలువలు, బాధ్యత లేకుండా సినిమాలలో నటిస్తున్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కూల్ డ్రింక్స్, గుట్కా, పాన్ మసాలా వంటి ప్రకటనలలోనూ నటిస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. వెనుకబడిన వర్గాలకు కులం పేరుతో అవమానిస్తున్నారు. మంచు మోహన్ బాబు ఇంట్లో నాగ శ్రీను పదకొండు యేండ్లుగా హెయిర్ స్టైలిస్ట్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల మంచు విష్ణు నాగశ్రీనుపై వారు దొంగతనం కేసు పెట్టీ కులం పేరుతో దూషించి మనోభావాలు దెబ్బతీశారని నాయీ బ్రాహ్మణ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. తెలుగు సినిమా రంగంలో కార్మికులుగా పనిచేసే లక్షలాది బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల జీవితాలకు భద్రత కూడా లేదు. భారతీయ చిత్ర పరిశ్రమంలో ముఖ్యంగా తెలుగు సినిమా రంగంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆధిపత్యంపై ఇటీవల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో బహిర్గతం చేశారు. ఆయన చెప్పిన అనేక విషయాలు వాస్తవానికి దగ్గర కూడా ఉన్నాయి. సామాన్యుల కళలను, కథల్ని దొంగిలిస్తున్న అగ్రకుల సినిమా ప్రపంచాన్ని అణగారిన కులాల చేతిలోకి రావడమే సామాజిక న్యాయం. దేశంలో బీసీ ఎస్సీ ఎస్టీల రక్త మాంసాలతో ఆడే సినిమా రంగాన్ని ప్రజాస్వామ్యీకరించనంత కాలం ఐబొమ్మ రూపంలో అనేక అడ్డదారులు వెళుతూ ఉంటాయి. ఆ రంగానికి తీవ్ర నష్టం జరగనుంది.

(వ్యాస రచయిత సామాజిక విశ్లేషకులు)

పాలనలో చురుకుదనం, ఆటలో పట్టుదల

ముహమ్మద్ ముజాహిద్
96406 22076

మెస్సీ వంటి అంతర్జాతీయ స్టార్‌తో రేవంత్ రెడ్డి జతకట్టడం ద్వారా, 'తెలంగాణ రైజింగ్ 2047' అనే రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాన్ని ప్రపంచానికి బలంగా చాటి చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను క్రీడల వైపు మళ్లించడానికి, వారిలో ఆశను, ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఇంతకంటే గొప్ప వేదిక ఏముంటుంది? మైదానంలో స్వీయ-నిబద్ధతను ప్రదర్శించడం ద్వారా, ముఖ్యమంత్రి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి ఒక శక్తివంత సందేశాన్ని పంపుతున్నారు. పరిస్థితులు ఎంతటి క్లిష్టంగా ఉన్నా వ్యక్తిగత ఆరోగ్యాన్ని, లక్ష్యాలను విస్మరించకూడదు.

మెస్సీతో మ్యాచ్ కోసం ముఖ్యమంత్రి శిక్షణ కేవలం ఆట కాదు, యువతకు, అధికారులకు పంపిన ఒక శక్తివంతమైన సందేశం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో తలపడడానికి కఠిన శిక్షణ తీసుకుంటున్నారనే కథనం నేటి రాజకీయ నాయకత్వంలో కొత్త ఒరవడిని సూచిస్తోంది. ఇది కేవలం ఒక క్రీడా ఈవెంట్ మాత్రమే కాదు, నూతన తరహా నాయకత్వానికి, పరిపాలనలో చురుకుదనానికి ఆయన ఇస్తున్న సాక్ష్యం. ఈ విషయంలో రేవంత్ రెడ్డి స్ఫూర్తిని, పట్టుదలను నిస్సందేహంగా ప్రశంసించాలి. ఒక ముఖ్యమంత్రిగా, ప్రతిరోజూ అధికారిక పనులతో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, సాయంత్రం 45 నిమిషాల పాటు ఫుట్‌బాల్ సాధన కోసం మైదానంలోకి అడుగుపెట్టడం అనేది అసాధారణ విషయం. శారీరక సామర్థ్యం (Physical Fitness) అనేది మానసిక దృఢత్వానికి, సమర్థవంతమైన పరిపాలనకు పునాది అనే సందేశాన్ని ఆయన ఆచరణలో చూపిస్తున్నారు. ఇది కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతలలో చూపించే నాయకత్వ లక్షణం. ఆయన ప్రచారం చేస్తున్న 'F A S T' ఎజెండా (Fit, Assertive, Strategic, Tough) లోని 'Fit' అంశానికి ఈ శిక్షణ పరాకాష్ట. ఈ నిబద్ధత, నాయకుడు తన వ్యక్తిగత ఆరోగ్యంపై ఎంత శ్రద్ధ వహిస్తున్నారో తెలియజేస్తుంది, తద్వారా పౌరులు కూడా ఆరోగ్యకరమైన

జీవనశైలిని పాటించమని పరోక్షంగా ప్రోత్సహిస్తుంది.

వ్యూహాత్మక దార్శనికత, యువతకు స్ఫూర్తి

ఈ మ్యాచ్ వెనుక ఉన్న వ్యూహాత్మక దార్శనికత మరింత ప్రశంసనీయం. మెస్సీ వంటి అంతర్జాతీయ స్టార్‌తో రేవంత్ రెడ్డి జతకట్టడం ద్వారా, 'తెలంగాణ రైజింగ్ 2047' అనే రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాన్ని ప్రపంచానికి బలంగా చాటి చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలను క్రీడల వైపు మళ్లించడానికి, వారిలో ఆశను, ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఇంతకంటే గొప్ప వేదిక ఏముంటుంది? మైదానంలో స్వీయనిబద్ధతను ప్రదర్శించడం ద్వారా, ముఖ్యమంత్రి యువతకు, ప్రభుత్వ యంత్రాంగానికి ఒక శక్తివంత సందేశాన్ని పంపుతున్నారు. పరిస్థితులు ఎంతటి క్లిష్టంగా ఉన్నా, వ్యక్తిగత ఆరోగ్యాన్ని, లక్ష్యాలను విస్మరించకూడదు. రేవంత్ రెడ్డి ఈ ప్రయత్నం, ఆధునిక రాజకీయ నాయకులు తమ ప్రజలకు కేవలం విధానాలను మాత్రమే కాకుండా, ఆరోగ్యకర జీవనశైలిని, నిబద్ధత కూడా నేర్పగలరని నిరూపిస్తోంది. ఇది కచ్చితంగా ప్రశంసించదగిన, అనుసరించదగిన స్ఫూర్తిదాయక నాయకత్వం.

(వ్యాస రచయిత సీనియర్ జర్నలిస్ట్)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
9010223917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008

ప్రాంతీయం

347 కోట్లతో జోగులాంబ ఆలయ అభివృద్ధి

- తక్షణ పనులకు రూ. 35 కోట్లు అవసరం
- ఆలయ సమీక్షలో పాల్గొన్న చిన్నారెడ్డి, శైలజా రామయ్యర్, స్తపతి గోవింద హరి

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్5: తుంగ భద్ర నది ఒడ్డున ఆలంపూర్ వద్ద కొలువైన 5వ శక్తి పీఠం జోగులాంబ అమ్మ వారి ఆలయ అభివృద్ధికి రూ. 347 కోట్లతో ప్రణాళికను సిద్ధం చేశారు. తక్షణం బాలాలయం, వజ్ర లేపనం, కుంబాభిషేకం వంటి పనులు ప్రారంభించేందుకు రూ. 35 కోట్లు అవసరం అని నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, స్తపతి గోవింద హరి, ఆలయ అభివృద్ధి రూపశిల్పి సూర్యనారాయణ మూర్తి జోగులాంబ ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. త్వరలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం కావాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జోగులాంబ ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం సకల సౌకర్యాలు కల్పించాలన్న తపన సీఎం కు ఉందని చిన్నారెడ్డి తెలిపారు. రూ. 347 కోట్ల ప్రణాళికలో మొదటి దశలో రూ. 138.40 కోట్లు, రెండవ దశలో రూ. 117.60 కోట్లు, మూడవ దశలో రూ. 91 కోట్లు అవసరం అని సమావేశంలో నిర్ణయానికి వచ్చారు.

ఇందిరమ్మ ఇచ్చిన కోళ్ల ఫారం స్థలం మాకే కావాలి

- తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత

ప్రతిపక్షం,మొయినాబాద్, డిసెంబర్ 5: ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఈ కోళ్ల ఫారం భూములు మాకే కావాలని భూ బాధితులు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గౌతమ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దశాబ్ధాలుగా తాము సాగుచేసుకుంటున్న భూములకు అధికారికంగా పట్టాలు ఇవ్వాలని కోరారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములు కేటాయించి , తమకు రుణాలు కూడా ఇచ్చి తమ ఎదుగుదలకు తోడ్పడిందని తెలిపారు. ఇప్పుడు ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా మమ్మల్ని బయటకు పంపుతుండటం విడ్డూరంగా ఉందని తెలిపారు. అధికారులు స్పందించి మాకు ఈ భూమిపై పూర్తిగా హక్కు కల్పించేలా పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు తదితరులున్నారు.

ఓయూ పోలీస్ స్టేషన్ అభివృద్ధికి హామీ

- డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

ప్రతిపక్షం, సిటీబ్యూరో , డిసెంబర్ 5: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు గారు ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, అలాగే టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఐ అప్పలనాయుడు మాట్లాడుతూ ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యవసరంగా చేపట్టాల్సిన పలు మరమ్మతులు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలు, చెట్ల కమ్మలు, శుభ్రత లోపాలు, పహరిగూడ ప్రాంతంలో నీటి సమస్యలు తదితర సమస్యల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియజేశారు. ఇందుకు సంబంధించి వినతి పత్రాన్ని డిప్యూటీ మేయర్ కు అందజేశారు. అదనంగా, ఓయూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు అందిస్తున్న ఫిర్యాదుల స్వభావం, వాటి పరిష్కారంపై ఉన్న లోపాలను కూడా డిప్యూటీ మేయర్ కు వివరించారు. ప్రజల న్యాయసంబంధ సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అప్పలనాయుడు కోరగా, డిప్యూటీ మేయర్ వాటి వివరాలను తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అలాగే, పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కొన్ని అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సిఐ అప్పలనాయుడు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఓయూ పీఎస్ పరిధిలోని అన్ని ముఖ్య ఏరియాలను కవర్ చేసే విధంగా కొత్త సీసీ కెమెరాల అమరిక కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ చొరవతో ఓయూ పోలీస్ స్టేషన్ మరియు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి, భద్రత, ప్రజా సేవా వ్యవస్థలు త్వరలోనే మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

- సీఐ పవన్ కుమార్ రెడ్డి

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 5 : ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి, అమ్డాపూర్, శ్రీరాంనగర్ గ్రామాల్లో సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికలు సాఫీగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాని వెల్లడించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు.అభ్యర్థులందరూ సామరస్య పూర్వకంగా ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

ప్రజలపై అయ్యప్ప అనుగ్రహం ఉండాలి

- చేవెళ్ల శాసన సభ్యులు కాలె యాదయ్య

ప్రతిపక్షం,మొయినాబాద్, డిసెంబర్ 05 : హరిహర పుత్రుడు అయ్యప్ప అనుగ్రహం అందరిపై ఉండాలని చేవెళ్ల శాసన సభ్యులు కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజలో ఆయన పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప స్వాములు భజన సంకీర్తన, మధ్య స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి దూపనైవైద్యాలను సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కృపతో మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కక్షలు పెట్టుకోవడం నా నైజం కాదు

- ప్రాంత అభివృద్యే నా లక్ష్యం
- కృష్ణ నగర్ ఆత్మీయ సన్మాన సభలో
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

ప్రతిపక్షం, సిటీబ్యూరో , డిసెంబర్ 5 : గత నాయకుల లాగా కక్షలు పెట్టుకోవడం పగలు తీర్చుకోవడం కాదు. అనవసరమైన పోలీసు కేసులు పెట్టి జనాలను ఇబ్బంది పెట్టె నేచర్ నాది కాదు. ప్రాంత అభివృద్యే నా లక్ష్యం అని కృష్ణ నగర్ ఆత్మీయ సన్మాన సభలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా శ్రీ కృష్ణ నగర్ లో మున్నూరు కాపు సంఘం కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మానం సభలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. మున్నూర్ కాపు సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు మహిళలు ఎమ్మెల్యే పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించారు.మున్నూర్ కాపు అధ్యక్షుడు మాట్లాడుతూ 50 ఏళ్ల తరువాత స్థానికుడు ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉందని అన్నారు..ప్రజల అందుబాటులో ఉండే నాయకుడు నవీన్ యాదవ్ గెలవడం ప్రాంత అభివృద్ధి కి పునాదులు పడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ నేను ఈ రోజు ఎమ్మెల్యేగా మీ ముందుకు రావడానికి కారణం మీ అందరి కష్టం తోపాటు మీ బిడ్డ లాగా నన్ను ఆశీర్వాదించిన మీ అందరి హృదయాలకు ధన్యవాదాలు అన్నారు. జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధికి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గత నాయకుల లాగా కక్షలు పెట్టుకోవడం పగలు తీర్చుకోవడం అనవసరమైన పోలీసుల కేసులు పెట్టి జనాలను ఇబ్బంది పెట్టె నేచర్ నాది కాదు అని ఎమ్మెల్యే అన్నారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడాల రాజు . ప్రెసిడెంట్ బడుగు రవీందర్. జనరల్ సెక్రెటరీ అమృత సతీష్. సంపత్ . యశ్వంత్ .కాలనీ సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి

- మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి యశోద రత్నం

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 5: గతంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోర్దుటీ యశోద రత్నం కోరుతున్నారు. మరోసారి తనకు ఓటు వేసి గెలిపిస్తే.. మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారు గతంలో ఐదేళ్ల పాటు సర్పంచ్ గా సేవలందించిన సమయంలో వాడవాడలా డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్లు నిర్మాణం విద్యుత్ దీపాలు చేపట్టామన్నారు. గ్రామంలో పేద ప్రజల పెళ్లికి పుస్తే మెట్టలు అందజేశామని అన్నారు. గ్రామంలో ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. మరోసారి అవకాశం ఇస్తే.. మరింత అభివృద్ధి చేస్తామని గ్రామ ప్రజలను కోరారు.

గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

- ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 5 : రాష్ట్రంలో గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల గ్రామంలో బీజేపీ బలపర్చిన అభ్యర్థి పోచారం చంద్రకళ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామస్థాయిలో ఖర్చు చేయకుండా, కేంద్ర నిధులను దారి మళ్లించడం వల్ల గ్రామాల అభివృద్ధి నిలిచిపోయిందని గుర్తు చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే అనేక మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. పంచాయతీ వ్యవస్థను గత రెండేళ్లుగా పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ అత్యదిక స్థానాలు గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ దేశ్ పాండే, నాయకులు పోచారం రాములు తదితరులు ఉన్నారు. సంగారెడ్డి జిల్లా అర్సీపురం లక్ష్మి గార్డెన్ లో జర్నలిస్ట్ వివేక్ లక్ష్మి ల వివాహానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి నిధులు వస్తాయి

- టీజీఐఐసీ చైర్‌పర్సన్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 5 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉదహరిస్తూ, ప్రజలను పార్టీ అభ్యర్థులను గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. శుక్రవారం సదాశివపేట మండలంలోని నందికంది, కోనాపూర్ గ్రామాల్లో టీజీఐఐసీ చైర్‌పర్సన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. నందికంది గ్రామానికి చేరుకున్న నిర్మల జగ్గారెడ్డి గారిని కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీతో స్వాగతించారు. సర్పంచ్ అభ్యర్థి రేచర్ల స్రవంతి విజయ భాస్కర్ రెడ్డి తరపున ఆమె ప్రజలను కలిసి ఓటు వేయాలంటూ కోరారు. అనంతరం కోనాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చిరంజీవి దశరథ్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు మరింత నిధులు రాబట్టి అభివృద్ధికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలకు ప్రజలు స్పందించి కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడీసీ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు చిరంజీవి, పిల్లోడి విశ్వనాథ్, అమర్‌నాథ్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 5 : ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్. కు సంబంధించిన ఏర్పాట్లను టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు -ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా దృష్టి సారించిన నేపథ్యంలో, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలని ఆమె సంబంధిత అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ పరిసరాలను సమగ్రంగా పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి, రహదారులు, హాల్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పార్కింగ్, అతిథుల రాకపోకలు, టెక్నికల్ ఏర్పాట్లు వంటి అంశాలపై కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు అద్భుత స్పందన వస్తోంది. ఈనెల 10న నియోజకవర్గ, 13న జిల్లా స్థాయిలో ర్యాలీలు నిర్వహించి 16న గవర్నర్‌ను కలుస్తాం. అన్ని విభాగాలు ప్రతిష్ఠాత్మకంగా పనిచేయాలి. జిల్లాలో 10వేల మందికి పైగా క్యాడర్‌తో ర్యాలీలు జరగాలి. ఎక్కడ చూసినా కోటి సంతకాల కార్యక్రమ హడావిడే ఉండాలి.

- వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రాంతీయం

ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

- గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు

ప్రతిపక్షం, హన్మకొండ, డిసెంబర్ 5: ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు అన్నారు. పంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనంకొండ జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్కు కన్నుల వంటి వారు అని, వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని, ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 70 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడమైనదని తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్టును అందజేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్ రెడ్డి ,రవి, శ్రీనివాస్ స్వామి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

- సర్పంచ్ నామినేషన్ ఉపసంహరించుకున్న అభ్యర్థి

ప్రతిపక్షం, వనపర్తి ప్రతినిధి, డిసెంబర్5 : గోపాల్పేట మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో మాజీ సర్పంచి కుమారుడు వంగూరు స్వామి సర్పంచ్ నామినేషన్ ఉపసంహరించుకొని ఎమ్మెల్యే మెగా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయన వెంట దాదాపు 20 మంది టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాక 6వ వార్డ్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పార్టీలో చేరిన వారికి వనపర్తి ఎమ్మెల్యే.మేఘారెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏకగ్రీవమైన 6వ వార్డు సభ్యుడు సోడే నర్సింహులును శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు సత్యం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధీరా మల్లు యాదవ్,నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, వెంకటరామారెడ్డి,రాములు,చంద్రయ్య,స్వామి,సురేష్,శంకర్ గౌడ్, బాలపీరు, రాజేశ్వర్ రెడ్డి,నరసింహ, హరీష్, మధు, కురుమూర్తి ఉన్నారు.

ఘనపురం మండలాన్ని అభివృద్ధి చేశాం

- ఓటు అడిగే నైతిక హక్కు మనకే ఉంది

ప్రతిపక్షం, వనపర్తి ప్రతినిధి :ఘనపురం మండలం కేంద్రాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని,తన మన తారతమ్యం లేకుండా పని చేశామని.. ఓటు అడిగే నైతిక హక్కు మనకే ఉందని మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ఘణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం రాళ్ళ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ కు మించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీయాలని పిలుపునిచ్చారు.

ముప్పనపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం

ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు, డిసెంబర్ 5: ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం, ముప్పనపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి తిప్పనపల్లి లక్ష్మయ్యను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలుదశలోనే ప్రత్యామ్నాయ అభ్యర్థులు వెనక్కి తగ్గడంతో లక్ష్మయ్య ఏకగ్రీవ అభ్యర్థిగా నిలిచారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ సాఫీగా ముగిసింది. సర్పంచ్‌గా ఎన్నుకున్న తిప్పనపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని, పేదల సంక్షేమం, నీటి సౌకర్యాలు, రహదారి మరమ్మతులు, గ్రామ శుభ్రత వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ అందరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మిఠాయిలు పంచుకుని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ఏసీబీకి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్

ప్రతిపక్షం, హనుమకొండ, డిసెంబర్ 5: అవినీతి నిరోధక శాఖ వలలో భారీ అవినీతి తిమింగలం చిక్కింది. ఓ జిల్లా స్థాయి ఉన్నతాధికారి లంచం తీసుకుంటూ హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడడం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఎసిబి డిఎస్పి సాంబయ్య తెలిపిన కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ కార్యాలయంలో వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి గత రెండేళ్ల నుంచి అడిషనల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల హనమకొండ డిఇఓ బదిలీపై వెళ్లడంతో ఇన్చార్జి డిఇఒగా అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో విద్యాశాఖకు సంబంధించి ఒక ఫైల్ క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో పకడ్బందీగా వల పన్ని శుక్రవారం అదనపు కలెక్టర్, హనుమకొండ ఇన్చార్జి డిఈఓ అయిన వెంకట్‌రెడ్డిని పట్టుకున్నారు. హనుమకొండ కలెక్టర్ కార్యాలయం కాంప్లెక్స్‌లోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో ఓ వ్యక్తి నుంచి రూ.60 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే ఎసిబి అధికారులు అదనపు కలెక్టర్‌తో పాటు మరో జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగిని కలెక్టర్ కార్యాలయంలోనే విచారిస్తున్నట్లు తెలిసింది . పూర్తి వివరాలు విచారణ తర్వాత వెల్లడిస్తామని ఎసిబి డిఎస్పి సాంబయ్య తెలిపారు. ఇదిలావుండగా, హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా వెంకటరెడ్డి బాధ్యతలస్వీకరించినప్పటి నుంచి ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి అనేక వివాదాస్పద స్థలాలను ముదుపులు తీసుకొని క్లియర్ చేసినట్లు తెలిసింది.

టెక్సమో యాదవ రెడ్డి కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లా

ప్రతిపక్షం ప్రతినిధి, జనగామ, డిసెంబర్ 5: జనగామకు చెందిన టెక్సమో డీలర్ చెంచరపు యాదవ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా, విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి బానాపురం చేరుకున్నారు. మృతుని నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . మృతుని కుటుంబ సభ్యులకు, బంధువులకు పలువురు స్థానిక నాయకులు, వ్యాపార వర్గాలు సంతాపం తెలియజేశారు.

అట్టహాసంగా హసీనా భాను నామినేషన్

ప్రతిపక్షం, భూపాలపల్లి ప్రతినిధి, డిసెంబర్ 5: మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా హసీనాబాను అక్బర్ ఖాన్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి బాధ్యతల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చల్లరమ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ బాన్సువాడ రాణి బాయి రామారావులు నిరాడంబరంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. వీళ్లలో ఎవరిని శ్రీధర్ బాబు ప్రకటిస్తారని ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. కాదా శ్రీధర్ బాబు రాష్ట్ర పిసిసి నాయకులు శీను బాబు ఆశీస్సులు తమకు ఉన్నాయని వారు ఉండమన్నారని, మాజీ ఎంపీపీ అక్బర్ ఖాన్ మాజీ జెడ్పిటిసి హసీనా భాను ఈరోజు పెద్ద ఎత్తున ర్యాలీతో తరలివెళ్లి నామినేషన్ దాతలు చేశారు. అక్బర్ ఖాన్‌కు పలువురు పార్టీ ప్రముఖులు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, యువ నాయకులతో పాటు గ్రామ పెద్దలు ప్రజలు కలిసి మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు.

రాయికోడ్ సర్పంచ్ పోటీలో గుంటి వారి వెంకటమ్మ

- వార్డు సభ్యుడిగా తెలంగాణ ఉద్యమకారుడు మ్యతరి గోపాల్ నామినేషన్

ప్రతిపక్షం ప్రతినిధి, నారాయణపేట్, డిసెంబర్ 5: నామినేషన్ చివరి రోజు సందర్భంగా రాయికోడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి గుంటివారి వెంకటమ్మ, మరియు 7వ వార్డు సభ్యులు గా మ్యతరి గోపాల్ నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు 7వ వార్డు సభ్యులు మ్యతరి గోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామానికి సేవ చేయడమే తమ లక్ష్యమని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, సామాజిక చైతన్యం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలం కోటి శంకర్, దాసరి వెంకటేష్, జంగిటి కురుమయ్య, జి అంజి, ఉప్పరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరు నాగారం ప్రజల ఆశీర్వాదమే మా బలం

- భారీ మెజార్టీతో గెలుపు ఖాయం!
- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు, డిసెంబర్ 5: ములుగు జిల్లా ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత ప్రచారం సందర్భంగా స్వచ్ఛందంగా మహిళలు యువకులు ప్రచారంలో ఉంటున్నారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ మా తాత ముత్తాతల నుంచి కూడా ఎంతో అనుబంధం ఉందని వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గోదావరి నది ఉప్పొంగడంతో మా తాతగారు మా పెదనాన్నవాగులోని వరద ఇళ్లలోకి చేరుకుండా కట్టలు కట్టిన చరిత్ర ఉన్నదని ఇక్కడున్న గ్రామ ప్రజలందరికీ ఆ విషయం తెలుసు మా తండ్రి గారు కాకులమర్రి చక్రధర్ రావు సర్పంచ్ అయిన తర్వాత అప్పుడున్న ప్రభుత్వంతో అనేక ఇళ్ల స్థలాలను మరియు ఇళ్లను కట్టించడం కూడా జరిగింది మా తాత వాళ్ళ కాలం నుండి మా తాత మా నాన్నగారి స్ఫూర్తితో వారు చేసిన సేవలో మేము కూడా నడుస్తూ నేడు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నాం ఏటూరు నాగారం ప్రజలు కూడా మమ్మల్ని అలాగనే గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు వారి ఆశలను వమ్ముచేయం ఈ గ్రామ పెద్దలు గ్రామంలో ఉన్న యువకులు ప్రజలు మా వద్దకు వచ్చి కచ్చితంగా మీరైతే ఊరు అభివృద్ధి చెందిందని సర్పంచిగా నిలబడాలని కోరడంతో ప్రజల కోరిక మేరకే మా సతీమణి కాకులమర్రి శ్రీలత బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్అభ్యర్థిగా ముందుకు వచ్చింది ప్రజలు బ్రహ్మాండంగా మమ్ములను ఆదరిస్తున్నారు భారీ మెజార్టీతో మేము గెలవడం ఖాయం అని లక్ష్మణ్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలలు కనాలి సాకారానికి కృషి చేయాలి

- విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పిలుపు

ప్రతిపక్షం ప్రతినిధి, భూపాలపల్లి, డిసెంబర్5: విద్యార్థులు కలలు కనాలని వాటి సహకారానికి నిరంతరం కృషి చేయాలని, పట్టుదల, నిరంతర కృషి విద్యార్థుల జీవిత ధ్యేయంగా మారాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 53వ విద్యా, వైజ్ఞానిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఎన్నో నూతన ఆవిష్కరణలు మీ నుండి రావాలని ఆకాంక్షించారు.ఆకాశంలో ఎగిరే పక్షులను చూసే రైట్ సోదరులు విమానాన్ని తయారు చేశారని, ప్రకృతిని, పరిసరాలను గమనించడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని విద్యార్థులకు గుర్తుచేశారు.మానవ జీవితంలో సైన్స్ ఎంతో కీలకమని, అది మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆదేశానుసారం జిల్లాలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు

ఇన్స్పైర్ మేళాను నిర్వహించుకుంటున్నామని డిసెంబరు 5, 6 తేదీలలో జరుగుతాయన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో 147 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు , 77 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్, సైంటిఫిక్ యాటిట్యూడ్ ను పెంపొందించి భావిశాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు 13 సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించుటకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల విద్యా వైజ్ఞానిక స్టాళ్లు పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిన్నమొన్న జూబ్లీహిల్స్‌లో ఒకడు తీట నోరు వేసుకొని తిరిగాడు. ఉపఎన్నిక రెఫరెండం.. రేవంత్ సంగతి తేలుస్తా అన్నాడు. అక్కడ చెత్తంతా రేవంతే వేస్తుండని ప్రచారం చేశాడు. ఇళ్లిళ్లు తిరిగి అందరి కడుపులో తలకాయ పెట్టిండు.. కాళ్లకు దండం పెట్టిండు. వీని తీట అణగాలని ఓటర్లు కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించారు.

- నర్సంపేట సభలో కేటీఆర్‌పై సీఎంరేవంత్

ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో స్వయం సహాయక మహిళలు

- **కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందచేత**

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 5: స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు విస్తృతం చేయాలనే లక్ష్యంతో, హైద్రాబాద్‌లోని జాతీయ పర్యాటక మరియు ఆతిథ్య నిర్వహణ సంస్థ నిర్వహించిన ఐదు రోజుల ఈవెంట్ మేనేజ్‌మెంట్ శిక్షణను సిద్దిపేట జిల్లాకు చెందిన ఆరుగురు మహిళలు విజయవంతంగా పూర్తి చేశారు.స్వయం సహాయక సంఘ సభ్యులైన బి. బాలలక్ష్మి, ఎ. మంజుల, జి. శ్వేతా కళ, ఎం. భూలక్ష్మి, జె. శిరీష, లావణ్యలు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించిన వివిధ యూనిట్లలో ప్రత్యేక శిక్షణ పొందారు. బారసాల కార్యక్రమాల నుండి వివాహాలు, శుభకార్యాలు వంటి చిన్న-పెద్ద ఈవెంట్లు నిర్వహించే నైపుణ్యాలను వారు అభ్యసించారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఎన్ఐటీహెచ్ఎం వారు అందించిన సర్టిఫికెట్లను శుక్రవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న ఈవెంట్‌లతో ప్రారంభించి, పెద్ద ఈవెంట్లు నిర్వహించే స్థాయి వరకు ఎదగాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య, అదనపు డీఆర్డీఏ అధికారి సుధీర్, డీపీఎం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరాచారికి జేఏసీ నాయకుల నివాళి

ప్రతిపక్షం, సిద్దిపేట టౌన్, డిసెంబర్ 5: బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో, బీసీలకు 42% రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తూ పెట్రోల్ పోసుకుని వీరమరణం పొందిన బహుజన బిడ్డ ఈశ్వరాచారి అమరుడైన సందర్భంగా ఆయన చిత్రపటానికి సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జేఏసీ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కంకటి నవీన్ గౌడ్, బత్తుల చంద్రం, లక్కారసు ప్రభాకర్ వర్మ, మామిడ్ల ఐలయ్య, కాముని నగేష్, కొత్వల్ యధానరేందర్, బోయ రాములు, ఆకుల ప్రశాంత్, ప్రభు, పవన్, శ్రీనివాస్ యాదవ్, సతీష్, గజాబింకర్ శ్రీనివాస్, కిషన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. జేఏసీ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై ఆయన త్యాగాన్ని స్మరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు భైరి శంఖర్**

ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 5: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలోని పలు గ్రామల అభ్యర్థులను బీజేపీ జిల్లా అధ్యక్షులు భైరి శంఖర్ ముదిరాజ్ కలసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కోసం ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరాడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, బీజేపీ గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జిల్లా నాయకులు ఎల్కంటి సురేష్, మణె శేఖర్, చంద్రబోస్, మండల ప్రధానకార్యదర్శి బారు అరవింద్ దాతర్ పల్లి సర్పంచ్ అభ్యర్థి బాసు దివ్య రాజు, అక్కారం సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ మండల ముఖ్య నాయకులు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర మహాసభలను

జయప్రదం చేయండి

ప్రతిపక్షం, తొగుట, డిసెంబర్ 5: సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా తోగుట మండలం కాన్గల్ గ్రామంలో సీఐటీయూ హమాలీ కార్మికులు వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం హమాలీ కార్మిక సంఘం మండల నాయకులు మాదారం బాల్ రాజు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న మెదక్ పట్టణంలో జరిగే కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభకు మండలంలోని హమాలీ కార్మికులు, అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హమాలి కార్మికులు మల్లయ్య, సతీష్,రాములు, చిరంజీవి, కనకయ్య, స్వామి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

- **పాండవపురంలో 35 మందిపై కేసు నమోదు**

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 5: సిద్దిపేట అర్బన్ మండలంలోని పాండవపురం (బొగ్గులోనిబండ) గ్రామంలో పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో 35 మందిపై పోలీసు కేసులు నమోదయ్యాయి. డిసెంబర్ 5న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ కు గ్రామంలోని పెద్దమ్మ గుడిలో పలు గ్రామ పెద్దలు, సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికలకు సంబంధించిన సమావేశం నిర్వహిస్తున్నారనే సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఎఫ్ఎస్టీ ఇంచార్జ్ వంశీకృష్ణ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు.పరిశీలనలో, సర్పంచ్ అభ్యర్థులు అందె శంకర్, బైరి కనకయ్య, అందె ఆంజనేయులు సహా పలువురు గ్రామస్థులు గత నెల 29న అదే ప్రాంతంలో సర్పంచ్ స్థానాన్ని వేలం ద్వారా నిర్ణయించుకోవాలని కుల పెద్దలు, దేవాలయ కమిటీతో కలిసి సమావేశమై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.వేలంపాటలో అందె శంకర్ రూ.16.30 లక్షలు పాట పాడి గెలవగా, అనంతరం డిసెంబర్ 1న నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. అలాగే కుల పెద్దలకు మొత్తం రూ.1 లక్ష, కమిటీ క్యాషియర్‌కు రూ.10 లక్షల చెక్కు ఇచ్చినట్లు కూడా విచారణలో బయటపడింది. అయితే వేలంలో పాల్గొన్న బైరి రాజు కుల నిర్ణయాలకు విరుద్ధంగా స్వతంత్రంగా నామినేషన్ వేయడంతో, అతడిపై కుల బహిష్కరణ చర్యలపై చర్చించేందుకు గ్రామ పెద్దలు మరోసారి సమావేశమై ఉండగా ఎఫ్ఎస్టీ అక్కడికి చేరుకుంది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు మొత్తం 35 మందిపై కేసులు నమోదు చేసినట్లు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ వెల్లడించింది.ఈ చర్యలో భాగంగా పోలీసులు 9 మోటార్ సైకిళ్లు, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

కొమురవెల్లి హాల్ట్ స్టేషన్

పనులను వేగవంతం చేయాలి

- **దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**
- **సికింద్రాబాద్– సిద్దిపేట రైలు మార్గాన్ని తనిఖీ చేసిన జీఎం**

ప్రతిపక్షం బ్యూరో, సికింద్రాబాద్/సిద్దిపేట, డిసెంబర్ 5: కొమురవెల్లి మల్లన్న స్వామి భక్తులకు రైలు సౌకర్యం మెరుగుపర్చే ఉద్దేశ్యంతో మనోహరాబాద్-కొత్తపల్లి కొత్త బ్రాడ్‌గేజ్ మార్గంలో ఏర్పడుతున్న కొమురవెల్లి హాల్ట్ స్టేషన్ పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పరిశీలించారు. స్టేషన్ భవనం నిర్మాణం వేగవంతం చేసి, ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం సికింద్రాబాద్-సిద్దిపేట రైల్వే సెక్షన్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ తనిఖీలో జోన్, డివిజన్‌కు చెందిన పలువురు సీనియర్ రైల్వే అధికారులు ఆయనతో ఉన్నారు. జీఎం సికింద్రాబాద్ నుండి సిద్దిపేట వరకు రియర్ విండో ఇన్‌స్పెక్షన్ నిర్వహిస్తూ ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థలు వంటి భద్రతా అంశాలను విశ్లేషించారు. మార్గమధ్యంలో ఉన్న కీలక స్టేషన్లను కూడా ఆయన పరిశీలించారు. తర్వాత సిద్దిపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన సవివర తనిఖీలో ప్రయాణీకుల సౌకర్యాలను పర్యవేక్షించిన జీఎమ్, స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ఏరియా, రిలే రూమ్‌లను కూడా సందర్శించారు. సిద్దిపేట-సిరిసిల్ల మధ్య జరుగుతున్న కొత్త రైల్వే లైన్ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, ట్రాక్‌లు, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.

చేగుంట ఎన్నికల ప్రచారంలో

మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ

- **సర్పంచ్ బరిలో నిలిచిన మాజీ ఎంపీటీసీ పుష్పలత**

ప్రతిపక్షం, చేగుంట ,డిసెంబర్ 5: చేగుంట సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన మాసల పుష్పలత, శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. శనివారంతో సర్పంచ్ వార్డు సభ్యుల విత్ డ్రా లు ముగియనున్నాయి. గతంలో మాసుల పుష్పలత చేగుంట ఎంపీటీసీగా కొనసాగారు. ప్రస్తుత మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఎంపీపీగా ఐదు సంవత్సరాలు పని చేశారు. చేగుంట సర్పంచ్ స్థానం బీసీ మహిళ కావడంతో పుష్పలత ఎన్నికల బరిలో నిలిచారు. తనదైన శైలిలో మాసుల పుష్పలత శ్రీనివాస్ దంపతులు ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి తోడ్పడతానని పుష్పలత హితవు పలికారు. మాసుల శ్రీనివాస్ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా ఎన్నికయ్యారు. తమకు రాజకీయ అనుభవం ఉందని తనదైన శైలి లో ప్రచారం నిర్వహిస్తున్నారు.

విద్యార్థుల అక్రమ నిర్భందాన్ని ఖండించండి

- **రైతుకూలీ సంఘం పిలుపు**

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 5:- గత నెల 18న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారేడుమిల్లి వద్ద జరిగిన సీపీఐ (మావోయిస్టు)కేంద్రకమిటి సభ్యుడు కామ్రేడ్ మాడవి హిడ్మా అతని సహచరుల ఎన్కౌంటర్ ఘటనపై అధ్యయనం కోసం మారేడు మిల్లికి వెళుతున్న అఖిలభారత విశ్వవిద్యాలయ విద్యార్థులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దమనకాండను రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం ఉమ్మడి మెదక్ జిల్లాఅధ్యక్షుడు బోనాల స్వామి తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశంజనసేన పార్టీలు మోడీ అమిత్ షాల నరమేధానికి వంతపాడుతున్నాయి. దేశంలో రోజురోజుకు రాజ్యాంగ విలువలు, హక్కులు కాలరాస్తున్నారు. విద్యార్థుల అధ్యయనం వల్ల బూటకపు ఎన్కౌంటర్ అనేది తేటతెల్లం అవుతుందనే భయంతోనే విద్యార్థులను చింతూరు పోలీస్ స్టేషన్ లో నిర్బందించారని, ఈ చర్య మనిషి స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగించడమేనని. అక్రమంగా నిర్భంధించిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని, విద్యార్థుల అక్రమ నిర్బందాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి హాని జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనీదే బాధ్యత అని రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బోనాల స్వామి డిమాండ్ చేశారు.

అరుదైన ఆపరేషన్.. 15 కిలోల కణతి తొలగింపు

- **ప్రభుత్వాసుపత్రి వైద్యుల ఘనత**

ప్రతిపక్షం, సిద్దిపేట టౌన్, డిసెంబర్ 5: వైద్యులు మూడు గంటల పాటు శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో ఉన్న 15 కిలోల కణతిని తొలగించిన ఘటన సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. సిద్దిపేట ప్రభుత్వాసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ సంగీత, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేటకు చెందిన 59ఏళ్ల మహిళ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పి, ఉబ్బసంతో బాధపడుతుంది. ఆర్ఎంపీల వద్ద చికిత్స తీసుకున్నా నొప్పి తగ్గకపోవడంతో పది రోజుల క్రితం బాధిత మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్రదించింది. పలు రకాల పరీక్షలు నిర్వహించిన వైద్యులు మహిళ కడుపులో పెద్ద కణతి ఉన్నట్లు గుర్తించారు. దీంతో శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో అనస్తీషియా విభాగ వైద్యుడు డాక్టర్ చందర్, డాక్టర్ అనుపమ, డాక్టర్ సహస, సర్జరీ విభాగ వైద్యులు రవిమోహన్, దేవేందర్, అభిషేక్ మూడు గంటల పాటు శ్రమించి శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడపులో ఉన్న 15కిలోల పెద్ద కణతిని తొలగించారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఈ సర్జరీకి సుమారు రూ.2లక్షల ఖర్చు అయ్యేదని, ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స విజయవంతమైందని ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఐసీయులో చికిత్స పొందుతుందని, బాధిత కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విమలాథామస్, సూపరింటిండెంట్ డాక్టర్ సంగీత సర్జరీలో పాల్గొన్నవైద్య బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, ఆర్ఎంఓలు డాక్టర్ శ్రావణి, డాక్టర్ సదానందం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **జిల్లా అదనపు కలెక్టర్**

ప్రతిపక్ష ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 5:- పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో వారికి కేటాయించిన విధులు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, డీపీఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ ,సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లా రవాణా అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

“

ఉక్రెయిన్-రష్యా శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాం. శాంతియుతమైన శాశ్వత పరిష్కారం కోసం చేస్తున్న ప్రయత్నాలను ఇండియా స్వాగతిస్తోంది. మా దేశం ఎప్పుడూ శాంతివైపే నిలబడుతుంది. ఉక్రెయిన్ విషయంలోనూ అదే కోరుకుంటోంది. భారత్-,రష్యా స్నేహం ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు సహాయపడుతుందనే నమ్మకం ఉంది. ఉగ్రవాదంపై ఇరుదేశాలు కలిసి పోరాడుతున్నాయి.
- ప్రధాని నరేంద్ర మోడీ

ప్రాంతీయం

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్యవైశ్య మహా సభ అండ

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 5: అనారోగ్యంతో మంచానికే పరిమితమైన పప్పుల వైకుంఠం అనే వ్యక్తికి దాతల సహకారంతో సేకరించిన రూ.31,001ను జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ద్వారా చదువు, అనారోగ్యం, స్వయం ఉపాధి వంటి రంగాల్లో అందిస్తున్న నిరంతర సేవలను వివరించారు. ఈ జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, కోశాధికారి డా. మాంకాల నవీన్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి గంప కృష్ణమూర్తి, మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ, యువజన విభాగం, సేవాదళ్ విభాగం, మహిళా విభాగం నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 5:- స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడో విడత చివరి రోజు నామినేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు తెలిపారు. మూడో విడతలో భాగంగా నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. శుక్రవారం మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో అనవసర గొడవలు, అవాంఛనీయ చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు మరియు వారి అనుయాయులు ఎన్నికల ప్రవర్తనా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్పీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, కూల్చారం ఎస్ఐ హమ్మద్ మోహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

ఏకగ్రీవ సర్పంచులను సన్మానించిన బక్కి వెంకటయ్య

ప్రతిపక్షం, దుబ్బాక, డిసెంబర్ 5: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అల్మాజీపూర్ గ్రామ సర్పంచ్ మీరపోరం పద్మ మల్లేశం, ఉపసర్పంచ్ చంద్రం, వార్డ్ సభ్యులు దుర్గవ్వ, పద్మ, నరసింహారెడ్డి, కనకయ్య, నర్సింహులులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌చైర్మెన్ బక్కి వెంకటయ్య వారిని శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్బరుపేట, భూంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, నాయకులు బోయ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, పుణ్యమైన కృష్ణ హరి, బొల్లు స్వామి, పర్స ప్రవీణ్, కుర్మ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి మాజీ ఎంపీటీసీ

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 5: సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నర్సింహులు సొంత గూటికి చేరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి గ్రామంలో ఐక్యతతో కలసి కట్టుగా పని చేయాలని కోరారు.

దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 'స్థానిక' విధుల నుండి మినహాయింపునివ్వాలి

ప్రతిపక్షం, నంగునూరు, డిసెంబర్ 5: దివ్యాంగులు, దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర అనివార్య కారణాలు కల్గిన వారికి స్థానిక ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులకు ఆరు నెలలోపు ఉద్యోగ విరమణ చేయు వారికి, గర్భిణీ స్త్రీలకు, చంటి పిల్లల తల్లులు, అనివార్య కారణములు కలిగిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ పాలనలో బంగారం లాంటి చేపల పంట

- సిద్దిపేటలో గంగా భవాని ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న హరీష్ రావు

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన మత్స్యకార రంగ అభివృద్ధి, ఫిష్ మార్కెట్ ఆధునీకరణ, ఉచిత చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలను జరిగాయనీ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ అన్నారు. సిద్దిపేటలో ఐదేళ్లకోసారి నిర్వహించే గంగా భవాని దేవాలయ వార్షికోత్సవం ఈసారి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగా పుత్ర సంఘం ఎంతో శ్రద్ధతో నిర్వహించిన ఈ వేడుకలకు అభినందనలు తెలిపారు.హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాంతానికి నీటిని అందించడంతో పాటు ఉచిత చేప పిల్లల పంపిణీ చేపల పెంపకానికి ఎంతో దోహదపడిందని చెప్పారు. ఈ చర్యల ఫలితంగా బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో "బంగారం లాంటి చేపల పంట" పండిందని తెలిపారు.సిద్దిపేటలో ఏర్పాటు చేసిన ఫిష్ మార్కెట్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని, దీనిని ఇతర జిల్లాలే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కలకత్తా వరకు కూడా సిద్దిపేట చేపలు వెళ్లే స్థాయిలో మత్స్యకార రంగం అభివృద్ధి చెందిందని చెప్పారు. గంగా భవాని దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనులను కూడా ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు. ఆలయంతో పాటు నిర్మించిన ఫంక్షన్ హాల్ అత్యంత అద్భుతంగా రూపుదిద్దుకున్నదని అన్నారు. సిద్దిపేట కోమటి చెరువు సహా అన్ని చెరువులను ప్రభుత్వం అభివృద్ధి చేసిందని గుర్తుచేశారు. చివరగా, గంగా భవాని అమ్మవారి దయతో అందరికీ శుభం, సుఖసంతోషాలు కలగాలని హరీష్ రావు ప్రార్థించారు.

పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లేకుండా చూడాలి

ప్రతిపక్షం, రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5: సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి పని ప్రదేశంలో ఇంటర్నల్ కమిటీ అంతర్గత కమిటీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం సూచించారు. శుక్రవారం అపరెల్ పార్కులోని పంక్చుయేట్ వరల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధులతో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ఆవరణలో అంతర్గత కమిటీ పనితీరును పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి వారికి అందుతున్న ప్రయోజనాలు, పని ప్రదేశం లో స్థితిగతుల గురించి పరిశీలించారు.అలాగే మేనేజ్మెంట్ సభ్యులతో మాట్లాడి ప్రతి ఒక్కరి హక్కులను కాపాడాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక వాతావరణంలో పని ప్రదేశం ఉండాలని సూచించారు. పని ప్రదేశంలో సరైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు మానసిక ఉల్లాసానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే క్రచ్ పిల్లల డేకేర్ సెంటర్ లో పిల్లలకి అందుతున్న సేవలను పరిశీలించారు.

కాంగ్రెస్ కు సత్యనారాయణ గౌడ్ రాజీనామా

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 5: సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో బిఆరెస్ పార్టీలో ఉన్నతాను రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్టీ కోసం, గ్రామ అభివృద్ధి కోసం పనిచేసినట్లు తెలిపారు. కాగా ఇప్పుడు వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. గ్రామస్తులతో చర్చించి భవిష్యత్తులో ఏ పార్టీలో చేరేది తెలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత మడక మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల శేఖర్, గ్రామస్తులు ఆకుల వెంకట్ గౌడ్, చెప్యాల లక్ష్మణ్, బాలరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే)'నేపథ్యంలో

ఆకస్మిక వాహన తనిఖీలు

ప్రతిపక్షం, గోదావరిఖని, డిసెంబర్ 5: బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాలను దృష్టిలోఉంచుకుని ఎలాంటి అవాంఛనియా సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రవీందర్ లు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం గాంధీ చౌక్, రమేష్ నగర్,తిలక్ నగర్,5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి ,మార్కండేయ కాలనీ,బస్ స్టాండ్ ప్రాంతంలో ఎస్ఐలు,స్పెషల్ పార్టీ,సిబ్బంది ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు.ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి ,ప్రయాణికుల వివరాలు అడిగితెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు,వ్యక్తులను పోలీసులు సోదాలు చేసి వివరాలు నమోదు చేశారు. శాంతి భద్రత పరిరక్షణ,ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఈ వాహనాల తనిఖీ లు చేపట్టడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,రవీందర్ లు తెలిపారు.ఈ వాహన తనిఖీలలో ఎస్ ఐ లు రమేష్,భూమేష్, అనూష,స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ క్లోట్స్,పెట్రోకార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

- మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్

ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 5: స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మెదక్ డీఎస్పి ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని దుర్గమ్మ గైన్ వద్ద స్థానిక ఎన్నికల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తూ, ప్రలోభాలను నివారించేందుకు జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టిందన్నారు. ఈఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలే తప్ప గొడవలు సృష్టిస్తే ఎన్నికల కేసులు నమోదు అవుతాయని అన్నారు. అభ్యర్థులు, వారి అనుచరులు డబ్బు పంచడం, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం వంటి చర్యలపై కేసులు నమోదు చేస్తామన్నారు.నిర్ణీత సమయంలోపు అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ముగించాలని, పోలింగ్ బూత్ వద్దకు పార్టీ కండువాలకు అనుమతి లేదన్నారు. సామాన్య కేసుల కన్నా ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయితే ప్రతి ఎన్నికల సమయంలో బైండోవర్ చేస్తారని పేర్కొన్నారు. అందరూ కలిసి మెలిసి స్నేహ పూర్వక పోటీ తత్వంతో మెలగాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా స్వేచ్చతో ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సూచించారు.అభ్యర్థులు మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యతతో ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ జార్జ్, పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్థులు పోలీసులు పాల్గొన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కన్వీనర్‌గా అంబటి జోజి రెడ్డి



ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, డిసెంబర్ 5: ఆల్ ఇండియా పాడ్వర్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన అంబటి జోజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలియజేశారు. సమావేశం అనంతరం మీడియాతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, రాబోయే రాజకీయ పరిస్థితులకు పార్టీ సిద్ధతపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది అని తెలియజేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యకలాపాలను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, సభ్యత్వాన్ని విస్తరించడానికి శక్తివంతమైన ప్రాతిపదికను ఏర్పరచడానికి పలు ముఖ్యమైన తీర్మానాలను రాష్ట్ర కమిటీ ఆమోదించారు. ముఖ్యంగా సభ్యత్వ పునరుద్ధరణ,లెవీ వసూలు కార్యక్రమం ప్రారంభం పార్టీ సిద్ధాంతాలపై నిబద్ధతతో పని చేసే మన్నించిన క్యాడర్ నిర్మాణం అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని,సభ్యుల నుండి సభ్యత్వ పునరుద్ధరణ లెవీ వసూలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు. ప్రతి జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి,ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలు రూపొందించబడనున్నాయి అని అన్నారు.పార్టీ సిద్ధాంతం,చరిత్ర, ఉద్యమ పరంపర, ప్రజా సమస్యలపై అధ్యయనం, ఉద్యమ నైపుణ్యాలు, నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాల్లో పార్టీ నాయకులకు శిక్షణ ఇవ్వడానికి 2026 జనవరి 31లోపు రాష్ట్రస్థాయి పార్టీ పాఠశాల నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు మరియు పునరుద్ధరణ కార్యక్రమం పూర్తయిన అనంతరం, పార్టీ యొక్క తదుపరి కార్యాచరణ, సంస్థాగత విస్తరణ, నాయకత్వ బలపరిచే వ్యూహాలు,ఎన్నికల ప్రణాళిక వంటి అంశాలపై చర్చించడానికి ప్రత్యేక రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే ముఖ్య తీర్మానం ఆమోదించబడిందిఅని దేవరాజన్ తెలిపారు. సమావేశం ముగింపులో,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై పోరాటాన్ని మరింత బలపరచాలని, ప్రజా సమస్యల కోసం శక్తివంతమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా నిలవాలని అని అన్నారు.. జోజి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సభ్యత్వం శ్రీకరణ పార్టీ నిర్మాణానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నా నియమాకానికి సహకరించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులకు,రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీలకు పేరుపేరు కృతజ్ఞతలు తెలిపారు...



విలువలు కలిగిన రాజకీయ నాయకుడు గుమ్మడి నరసయ్య బయోపిక్‌లో నటించడం గర్వంగా ఉంది. అలాగే మంచి దర్శకుడు దొరికితే చంద్రబాబు బయోపిక్‌లో ఆయన పాత్ర పోషించడానికి సిద్ధం. రామ్‌చరణ్ 'పెద్ది' మూవీలో తాను ఓ కీలక పాత్రలో నటిస్తున్నా. కన్నడ ప్రజల మాదిరిగా తెలుగు ప్రేక్షకులూ తనను ఆదరిస్తారనుకుంటున్నా.

- కన్నడ హీరో శివరాజ్ కుమార్

ప్రాంతీయం

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- డీసీసీ అధ్యక్షులు గా మేడిపల్లి సత్యం బాధ్యత'లు
- జిల్లాలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్ళాలి

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, డిసెంబర్ 5: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రమాణ స్వీకారం చేపట్టారు. అంతకు ముందు అలుగునూరు చౌరస్తా నుండి డిసిసి కార్యాలయం వరకు (ర్యాలీ) ప్రదర్శన చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ'ల ఆధ్వర్యం లో నూతన డిసిసి అధ్యక్షులు గా స్థానిక ఇందిరా భవన్ లో సంతకం పెట్టి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ ఆధ్వ ర్యంలో పార్టీ అన్ని రంగాల్లో ముందుకు పోతుందాన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ వెంకట్, మాజీ ఎమ్మెల్యే లు, నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, డిసెంబర్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవల్లి లో దత్తాత్రేయ స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాక ర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఇతర ముఖ్య నేతలు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మిడ్ మానేరు లో స్పీడ్ బోట్ లో ప్రయాణం చేసి దత్తాత్రేయ స్వామి వారి ఆలయానికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేరుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మా ట్లాడుతూ దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా రాష్ట్రం మంచి వర్షాలతో ప్రజలంతా అందరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకుం టున్నారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ రావడం వల్ల దత్తా త్రేయ స్వామి ఆలయం చుట్టూ నీరు వచ్చాయన్నారు. దత్తాత్రేయ జయంతి రోజు దర్శనం కోసం వచ్చే భక్తు లకు బోట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేవలం జయంతి రోజు మాత్రమే కాకుండా శాశ్వతంగా బోటు ఏర్పాటు చేసేలా ఇరిగేషన్ వద్ద ఫైల్ పెండింగ్ లో ఉం దన్నారు.దత్తాత్రేయ స్వామి ఆశీర్వచనం అందరి పైన ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. భవిషత్ లో అనేక కార్యక్రమాలు చేపట్టడానికి ఆశీర్వ చనం కావాలన్నారు.ప్రజాహితం కోరే వారందరికీ ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చెప్తున్నారు.రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి గ్రామాల్లో కూడా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

బస్సులో డబ్బుల బ్యాగు దొంగతనం

- నిందుతుడి అరెస్ట్, రిమాండ్
- రూ. 3,92,500/-రూపాయలు స్వాధీనం

ప్రతిపక్షం, రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 5: బస్సులో ప్రయా ణికుడికి చెందిన డబ్బులున్న బ్యాగును దొంగిలించిన వ్య క్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్టు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. వేములవాడకు చెందిన నార్ల శ్రీని వాస్ హైదరాబాదులోని హోల్సేల్ దుకాణాలకు చెల్లించా ల్సిన 3,97,500/రూ. నగదుతో పాటు తన ఆధార్ కార్డు, పాన్ కార్డు, హెల్త్ కార్డు, ప్రెస్ అక్రిడేషన్ కార్డు, బస్ పాస్, రెండు చెక్కులు ఉన్న పర్సును క్యాష్ బ్యాగ్‌లో ఉంచుకొని డిసెంబర్ 3న ఉదయం 11:40 గంటలకు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సులో ఎక్కారు. లాస్ట్ సీట్ కింద బ్యాగ్ ఉంచి కూర్చున్న ఆయన కొద్ది సేపటికి ముందు సీటుకు మారి కూర్చొన్నారు. తంగళ్ళపల్లి వద్దకు చేరుకునే సరికి వెనుక సీటుకు వెళ్లి చూసినప్పుడు బ్యాగ్ కనిపించకపోవ డంతో కండక్టర్‌ను విచారించగా, సిరిసిల్ల వద్ద ఒక వ్యక్తి బస్సు దిగినట్టు చెప్పారు. శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ పోలీ సులను ఆశ్రయించగా కేసు నమోదు చేసుకొని పోలీస్ సిబ్బంది వెంటనే రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి వేములవాడ నుండి సిరిసిల్ల వరకు ఉన్న అన్ని సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుంద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజు గా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు తాను వేములవాడలోనే సిద్దిపేట్ బస్సులో ఎక్కి వెనుక సీటులో కూర్చున్నట్టు, పిర్యాది తన పక్కనే బ్యాగ్‌ను సీట్ కింద పెట్టినట్టు గమనించి అవకాశం దొరికినప్పుడు బ్యాగ్‌లో ఉన్న డబ్బులను చూసి దొంగతనం చేయాలని భావించి, సిద్దిపేట్ టికెట్ తీసుకున్నప్పటికీ చంద్రంపే ట్ వద్ద దిగానని ఒప్పుకున్నాడు.పోలీసులు నిందితుడి వద్ద నుండి మొత్తం నగదును రికవరీ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగింది డీఎస్పీ తెలిపారు. చా కచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన పట్టణ ఇన్స్పె క్టర్ కృష్ణ, సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రావికుమర్ లను డిఎస్పీ గారు అభినందించారు.

మహిళలు బాలికలు అప్రమత్తంగా ఉండాలి

ప్రతిపక్షం, మంచిర్యాల, డిసెంబర్5: సమాజంలో మహిళలు బాలికలు నిత్యం అప్రమత్తంగా ఉండి ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని మంచిర్యాల సి టీం ఎస్ఐ ఉషారాణి పేర్కొన్నారు. మంచిర్యాలలో షన్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన మహిళ బాలికల భద్రత అవగాహన సదస్సులో ఆమె మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అనుమానస్పద వ్యక్తులతో దూరంగా ఉండాలని ఏదేని అనుమానం వ్యక్తమైన షో వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. ఈ టీజింగ్ సోషల్ మీడియా వేధింపులు అసభ్యకర ప్రవ ర్తన ఎదురైన చొ సెల్ నెంబర్ 100కు డయల్ అన్నారు అదేవిధంగా ఫ్రెండ్స్ రిక్వెస్ట్ ను అంగీకరించరాదని తెలిపారు. సిటీ నెంబర్ 630 382 3700 కు టైప్ చేయాలని కోరారు. కానిస్టేబుల్ సతీష్, శ్రీలత, శైలజ, కరస్పాండెంట్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు, విద్యార్థులకు
ప్రత్యేక దంత వైద్య క్యాంపులు

- ప్రణాళిక రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, డిసెంబర్ 5: జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక దంత వైద్య క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం అం దించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ దంత వైద్యుల బృందాన్ని ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. శుక్రవారం కలె క్టరేట్ లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి దంత వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లు, గ్రామపంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులు, మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక క్యాంపు ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు చేయాలని అన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాల యాలు, మోడల్ స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పా ఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులం దరికీ దశలవారీగా దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దంత సమస్యలు ఎక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తదుపరి చికిత్స అందజేయాలని అన్నారు. ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. క్యాంపుల నిర్వహణ, చికిత్స కోసం అవసరమైన దంత వైద్య సిబ్బందిని జిల్లాలో ని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి డిప్యూటేషన్ ద్వారా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభు త్వ దంత వైద్యులు అందించిన సేవల ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. సమావేశంలో ప్రభుత్వ దంత వైద్య అధికారులు రవి ప్రవీణ్ రెడ్డి, రణదీప్, ప్రవీణ్, రాజు, సతీష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన అదనపు కలెక్టర్

- మూడో ఫేజ్ నామినేషన్ కేంద్రాల పరిశీలన

ప్రతిపక్షం రాజన్న సిరిసిల్ల వేములవాడ/ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 5: వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీ ఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరి శీలించారు. ఈ సందర్భంగా ధాన్యం నిలువలు చూసి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యా న్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.

నామినేషన్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు నామినేషన్ కేంద్రాల ను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ లో భాగంగా ఎల్లారెడ్డిపేట, హరిదాస్ నగర్, వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరి శీలనలో వేములవాడ, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు విజయ ప్రకాశ్ రావు, సుజాత తదితరులు ఉన్నారు.

లారీలు అందుబాటులో ఉండాలి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. బోయినపల్లి, కోనరావు పేట మండలా లకు చెందిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, లారీల కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు, నిలువుల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంట వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

ఈశ్వర్ చారి ఆత్మహత్యకు

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ప్రతిపక్షం, మంచిర్యాల, డిసెంబర్ 5: కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికలకు ముందు మేడ్చల్ సభలో బీసీలకు ఎన్నికలలో 42 శాతం రిజర్వేదం కల్పిస్తామని ఇచ్చిన హామీని మరిచిందని భావోద్వేగానికి గురై సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్యకు పాల్పడగా శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడని నిరసనగా మంచిర్యాల నల్లబ్యాండ్లతో బీసీ సంఘం నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా బీసీ జాతీయ హక్కుల పోరాట సమితి సభ్యులు మాట్లాడు తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఏళ్లు గడిచినప్పటికిని ఎన్నికలలో ఇచ్చిన హామీలను మరిచిందని పేర్కొన్నారు. ఈశ్వర్ మృతికి రాష్ట్ర ప్రభు త్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి అధ్య క్షులు గుమ్మల శ్రీనివాస్, గజల్ వెంకటయ్య, శాఖపురం భీమసేన్, చంద్రమౌళి, సదానందం, వేముల అశోక్, చలిమల అంజయ్య, శ్రీనివాస్, పెద్దపెల్లి సూరన్న, ఎండి రఫీ పాల్గొన్నారు.



చదువుతోపాటు ఆటలోనూ రాణించాలి

- క్రీడలతో శారీరక, మానసిక అభివృద్ధి
- ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు ప్రారంభం
- అలరించిన విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు

ప్రతిపక్షం, రాజన్న సిరిసిల్ల, తంగళ్ళపల్లి, డిసెంబర్ -5: విద్యార్థులు చదువుతోపాటు ఆటలోనూ రాణించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. కేంద్రీయ విద్యాలయం వార్షిక ఆటల పోటీలు 2025 26 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరు కాగా, స్కౌట్స్ అండ్ గైడ్స్ స్వాగతం పలికారు. ఆటల పోటీల జెండాను ఆవిష్కరించి, ప్రారంభించారు. విద్యార్థుల నృత్యాలు, ప్రద ర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యం చేరుకోవాలని పిలుపు ఇచ్చారు. వి ద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ ఆడవద్దని, ప్రతి రోజు గంట పాటు ఆటలు ఆడాలని సూచించారు. క్రీడలు, యోగా సాధనతో శారీరక, మానసిక సమతుల్యత, అభివృద్ధి సాధ్యమని వివ రించారు. తరగతి గది పుస్తకాలతోపాటు లైబ్రరీ లోని ఇష్ట మైన పుస్తకాలు, దిన పత్రికలు చదవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. గత ప్రశ్నాపత్రాలు, మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేయాలని సూచించారు. దీంతో వార్షిక, పోటీ పరీక్షల్లో విజయం సాధించడం సులువు అవుతుందని తెలిపారు. కార్యక్ర మంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేషా ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



ప్రతిపక్షం, రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్, డిసెంబర్ -5: రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధ నలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలె క్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల కు ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్, ముస్తాబాద్ లోని రైతు వేదికలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హాజరై ఎన్నికల నిర్వహణ, వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివ రించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ ఈ సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపా యాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికా రులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూ సుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. అనంతరం లేవనె త్తిన సందేహాలను నివృత్తి చేశారు.

నామినేషన్ కేంద్రంలో పరిశీలన

ముస్తాబాద్ లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్, నామినేషన్లు పరిశీలించి, అధికారులతో మా ట్లాడారు. శిక్షణలో మండల ప్రత్యేక అధికారులు అఫ్జల్ బేగం, రాఘవేందర్, క్రాంతి, తహసీల్దార్లు సుజాత, రామ చందర్, ఎంపీడీఓలు సత్తయ్య, లచ్చాలు, ట్రైనర్లు తదిత రులు పాల్గొన్నారు.

“



పిల్లల్లోని ఇన్నోవేటివ్ ఆలోచనలు గుర్తించేందుకు స్టూడెంట్స్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. నేనెప్పుడూ లోకేశ్ స్కూలుకు వెళ్లలేదు. టీచర్లతోనూ మాట్లాడలేదు. ఫౌండేషన్ ఇప్పించానంతే. చదువుకొని మంత్రి అయ్యారు. రాజకీయాల్లోకి రమ్మనీ ఫోర్స్ చేయలేదు. కష్టంగా ఉంటుందన్నా విద్యాశాఖనే ఎంచుకున్నారు. విద్యార్థులు కలలు సాకారం చేసుకొనేలా అండగా ఉంటాం.

- పీటీఎం లో ఏపీ సీఎం చంద్రబాబు

జిల్లాలో క్రీడా సదుపాయాల బలోపేతానికి చర్యలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 5: జిల్లాలో క్రీడా సదుపాయాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఎంవీ సుబ్బారావు స్మారకంగా నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాల మహోత్సవ ముగింపు సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ ఎమ్మెల్యే విజేతకు పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల దశలో క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని, చిన్నారుల్లోని ప్రతిభ దేశ భవిష్యత్తుకు పునాదులు అన్నారు. గతంలో కలెక్టరేట్ గ్రౌండ్ ని కమర్షియల్ వైపులో మార్చాలని చాలా ప్రయత్నాలు జరుగగా, వాటిని అడ్డుకొని మైదానాన్ని అలాగే ఉంచడంలో నా కృషి ఎంతో వుందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మన నిజామాబాద్ జిల్లాకు ఒక స్టేడియం కచ్చితంగా కావాలని అందుకొరకు అసెంబ్లీలో గలం వినిపిస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఈ అసోసియేషన్ వాళ్లు ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించిన వారికి నా ట్రస్ట్ తరపున ఎటువంటి సహాయ సహకారలైన అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రశాంత్, ట్రెజరర్ గంగ మురళి, బీజేపీ నాయకులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సాహిత్య విలువలే శాశ్వతం

- తెలంగాణ భాషలో కథలు వచన కవితా పోటీలు నిర్వహించడం భేష్
- కవులు, రచయితలే సమాజానికి రక్ష
- ఘనంగా హరిదా సరస్వతి రాజ్ సాహిత్యోత్సవం

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 5 : సాహిత్య విలువలు ఉన్న సినిమా పాటలు చిరకాలం నిలుస్తాయని, డాక్టర్ దాశరథి, సినారే, సిరివెన్నెల సీతారామశాస్త్రి, వేటూరి సుందర రామమూర్తి, చంద్రబోస్ తదితర సినీ కవులు నిరూపించారని వారంతా తమకు ఆదర్శమని ప్రముఖ సినీ గేయ రచయిత వరికుప్పల యాదగిరి అన్నారు. గురువారం నవ్య భారతి గ్లోబల్ స్కూల్ సమావేశ మందిరంలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అధ్యక్షతన జరిగిన జరిగిన "సరస్వతీ రాజ్ హరిదా సాహిత్యోత్సవం" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాదగిరి మాట్లాడుతూ కవిత్వం రాసే కవులను, కథలు రాసే రచయితలను కలవడం అంటే అంతకు మించిన విలువైన రోజు మరేది లేదన్నారు. తెలంగాణ భాషలో అంతర్జాతీయ స్థాయిలో కథల పోటీలను, వచన కవితా పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ భాషకు పెద్దపీట వేయడం జరిగిందని ఇది మునుముందు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పరిశోధకుడు విమర్శకుడు కవి రచయిత ప్రచురణకర్త ఉద్యమకారుడు అయిన డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు సరస్వతి రాజు హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని అందజేసే సభలో పాల్గొనడం సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అన్నవరం దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ భాష జీవద్భాష అని, ప్రజల జీవితాన్ని పరిమళం లాగ ఆవిష్కరిస్తుందని తమ బాధ్యతగా ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని గతంలో సామల సదాశివ, ఆచార్య గోపి, డాక్టర్ నాళేశరం శంకరం, వి నరసింహారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి గార్లకు అందజేశామని ఈసారి వారి కోవలో తెలంగాణ విద్యార్థికి కారణం అవుతున్న డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు అందించడం గర్వంగా ఉందని తెలిపారు. అవార్డు స్వీకర్త డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అస్తిత్వానికి భాష ప్రతీక అని, అస్తిత్వం నిలుపుకునేందుకు చేసే ప్రతి ప్రయత్నం హర్షనీయమన్నారు. మహామహులను ఆహ్వానించడం చర్చలు సదస్సులు పెట్టడం తెలంగాణ సాహిత్యాన్ని మరింత పరిపుష్టం చేస్తాయని హరిదా ఆ కృషిని ముందుకు కొనసాగించాలని కోరారు. డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ తెలంగాణ చరిత్రకు సాహిత్యానికి ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. హరిదా మహర్షి దయానంద సరస్వతి ద్వి శతాబ్ది జయంతి పురస్కారాలను ఆచార్య శ్రీధర, డాక్టర్ ఎం ఆనంద్ కుమార్ లకు బహుకరించారు. హరిదా సరస్వతీ రాజ్ తెలంగాణ రాష్ట్ర విశిష్టసాహిత్య పురస్కారం డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు, హరిదా సరస్వతీ రాజ్ జిల్లా స్థాయి సాహిత్యపురస్కారాలను సిర్పలింగం, మోత్కూరి అశోక్ , బట్టు శ్రీధర్ రాజు, కర్క రమేశ్ , విట్టం ధనుంజయ్ గార్లకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివలింగం బృందం ఆలపించిన గీతాలు, తిరుమల శ్రీనివాస్ ఆర్య వ్యాఖ్యానం ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్యాతం శిరీష్, డాక్టర్ సవితా రాణి, నరాల సుధాకర్, జి నరసింహస్వామి, డాక్టర్ సుంకరి గంగాధర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, దేవసాని కైలాస్, నాగనాథ్, రామ్ స్మృతిక్, సుఖ్ దేవ్, నాగనాథ్, డాక్టర్ వెంకన్న గారి జ్యోతి, కామినేని రేణుక, అన్యం పద్మజా రెడ్డి, రూపేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై కలెక్టర్ సమీక్ష

- ఏకగ్రీవ సర్పంచ్ , దశలవారీగా వార్డుల వారీగా పరిశీలన
- ప్రత్యేక పర్యవేక్షణ సెల్ నుండి నివేదికల స్వీకరణ

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, డిసెంబర్ 5: మొదటి దశ సర్పంచ్ ఎన్నికలపై శుక్రవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.నామినేషన్ల పై ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు , తీసుకున్న చర్యల నివేదికలు,ఎంసీసీ ఫిర్యాదులు , పరిష్కార మార్గాలపై చర్చించారు. బ్యాలెట్ పత్రాలు, సర్వీస్ ఓటర్లు, ఓటరు సౌకర్యాల కేంద్రం, పలు ఎజెండా అంశాల పై జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై సమగ్ర సమీక్ష జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటి దశలో ఏకగ్రీవ సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానాలు, వార్డుల వివరాలను, ప్రత్యేక పర్యవేక్షణ సెల్ నుండి అందిన నివేదికలను సమీక్షించి, ఇప్పటివరకు నామినేషన్ల పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి (MCC) ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు 7 వచ్చాయని, అలాగే బ్యాలెట్ పత్రాలు, సర్వీస్ ఓటర్లు, ఓటరు సౌకర్యాల కేంద్రాల ఏర్పాట్లు ప్రతీ మండలంలో ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తదితరులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు విడతల వారీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా ఎన్నికల పారదర్శకత, నిబంధనల అమలు, సమయానుసార చర్యలు తీసుకోవడం వంటి అంశాల పై కలెక్టర్ కీలక సూచనలు చేశారు ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, ఆర్డీవో వీణ, డీపీవో మురళీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

సిపిఎస్ ఉద్యోగులు లాగిన్ ను సరి చేసుకోవాలి

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 5 : ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మల్ జిల్లా లో గల అందరూ సీపీఎస్ ఉద్యోగులు వారి సీపీఎస్ లాగిన్ లో మొబైల్ నంబర్,పాన్ కార్డ్, ఈమెయిల్, నామినేషన్ వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకోవాలని జిల్లా ఖజానా శాఖ అధికారి ఎస్ సరోజ తెలిపారు. సీపీఎస్ ఉద్యోగి తన 52 ఫార్మ్ ని ధ్రువీకరించి సంబంధిత ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాన్నారు, ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత ట్రెజరీ అధికారి ని సంప్రదించాలన్నారు.డీడీఓ లు తమ పరిధి లో ఉన్న సీపీఎస్ ఉద్యోగుల వివరాలను CRANSDL website నందు నమోదు చేసుకునేలా పర్యవేక్షించాలనికోరారు.

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ప్రతిపక్షం, నిర్మల్, డిసెంబర్ 5: బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో జిల్లాస్థాయి కన్సాలిటేటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకు అధికారులు సేవా దృక్పథంతో పనిచేయాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడత ఎన్నికల అధికారుల

ర్యాండమైజేషన్ పూర్తి

ప్రతిపక్షం జిల్లా ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 5 : కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు తొలి దశ ర్యాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది పిఓ, ఓపిఓ లను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డి ఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 5 : జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం బైంసా మండలం మాటేగాం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూడవ దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో మాట్లాడారు. బ్యాంకు ఖాతాల తెరవడంలోనూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలోనూ, అలాగే నామినేషన్ కేంద్రాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఫీల్డ్ స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం నమోదులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడైనా చిన్న సమస్య వెలుగు చూసినా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎంపీడీఓ నీరజ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 5 : సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.సీ.సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. వారి గౌరవార్థం ప్రతి ఏటా జరిపే సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి మరింత అట్టహాసంగా నిర్వహించాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ అధికారి రవీందర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం

- రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 5: గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. తొలి విడతగా బోధన్ డివిజన్ లోని మండలాలలో ఈ నెల 11న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, ఆ డివిజన్ కు చెందిన ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమయ పాలనను పకాగా పాటిస్తూ, అప్రమత్తతో ఎన్నికలు నిర్వహిస్తే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా తగినంత కోరం ఉందా లేదా అన్నది పరిశీలించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్‌మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించి, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏ.సీ.పీ రామారావు, డీ.ఎల్.పీ.ఓ, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

ఐపీఎల్ ప్రపంచంలోనే అతి పెద్ద టోర్నీ. ప్రయాణాలు, వరుస మ్యాచ్‌లు, ప్రాక్టీస్, జిమ్ వర్క్‌లోడ్ శరీరంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఇవన్నీ బ్యాలెన్స్ చేయడం సవాలుతో కూడుకున్నది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ నేను ప్రభావం చూపాలి. కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా కొనసాగాలని అనుకోవడం లేదు. అందుకే ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పా.

- వెస్టిండీస్ స్టార్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్

పాన్ మసాలాపై కొత్త సెస్సు..

- మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించిన సభ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 5: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆరోగ్య భద్రత నుంచి జాతీయ భద్రతకు సంబంధించిన కీలక బిల్లు మూజువాణీ ఓటుతో పాసైంది. ప్రజారోగ్యానికి ప్రతిబంధకంగా మారిన పాన్ మసాలాలపై కొత్త సెస్సు కు ఆమోదం లభించింది. ఈ సెస్సు ద్వారా వచ్చిన ఆదాయాన్ని రక్షణ శాఖకు కేటాయిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. చర్చలో పాల్గొన్న సభ్యులకు అభినందనలు తెలిపిన ఆమె పాన్ మసాలాపై వచ్చిన పన్నులును భద్రతకు ఉపయోగించడానికి గల కారణాలను వెల్లడించారు. ఆరోగ్య భద్రత నుంచి జాతీయ భద్రత బిల్లు 2025పై చర్చ సందర్భంగా పాన్ మసాలాపై విధించిన సెస్సును రక్షణ బడ్జెట్‌కే కేటాయించడం ఏంటీ? అని కొందరు సభ్యులు ప్రశ్నించారు. వారి సవాల్‌కు నిర్మలా సీతారామ్ సభలోని ఏ ఒక్కరూ పాన్ మసాలా ఉత్పత్తులపై తక్కువ పన్ను ఉండాలని కోరుకోవడం లేదు. డబ్బును ఏ పనికోసమైనా ఖర్చు చేయొచ్చు. కానీ, ఆదాయాన్ని సమకూర్చుకోవడం అనేదానికి సరైన విధానం ఉండాలి అని బదులిచ్చారు. 'ప్రజారోగ్యం అనేది రాష్ట్ర పరిధిలోని అంశం. రక్షణ అనేది కేంద్రం జాబితాలోనిది. ప్రస్తుత రోజుల్లో సమర్థమైన రక్షణ సదుపాయాలు ఉండడం చాలా అవసరం. అందుకని ఆదాయ వనరులను పెంచుకోవాల్సి ఉంది. అనారోగ్యానికి కారణమయ్యే పాన్ మసాలా వంటివి తక్కువ ధరకే లభించకుండా చూడానేది మా లక్ష్యం' అని చర్చ సందర్భంగా నిర్మలా సీతారామన్ తెలిపారు. పాన్ మసాలా ఉత్పత్తుల వాడకంను బట్టి వాటిపై జీఎస్టీ కింద 40 శాతం పన్ను విధిస్తామని, ఈ సెస్ ప్రభావం జీఎస్టీ రాబడిపై ఏమాత్రం ఉండదని ఆర్థిక మంత్రి చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం 6.1 శాతంగా ఉందని.. 201014లో ఈ శాతం 7గా ఉందనే విషయాన్ని మంత్రి సభకు నివేదించారు.

విశ్వ వీక్షణం

ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తు

- కేంద్ర విమానయాన శాఖ వెల్లడి

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఇండిగో విమాన సర్వీసులు భారీ ఎత్తున రద్దవుతుండటంతో సంక్షోభంపై కేంద్రం చర్యలకు దిగింది. నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అర్జెంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ఫ్లైట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది. నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

వెయ్యికి పైగా విమానాలు రద్దు! : ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్

ఇండిగో విమాన సర్వీసులకు గత మూడు రోజులుగా తీవ్ర అంతరాయం తలెత్తడం, శుక్రవారం 1000కు పైగా విమానాలు రద్దు కావడంపై ఆ సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ బహిరంగ క్షమాపణ చెప్పారు. శనివారం కూడా ఇదే సమస్య ఉంటుందని, వెయ్యి కంటే తక్కువగా విమానాలు రద్దు కావచ్చని చెప్పారు. డిసెంబర్ 10.. 15వ తేదీల్లోపు పూర్తిస్థాయిలో సర్వీసుల పునరుద్ధరణ జరగవచ్చని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ఇండిగో ఆపరేషనల్ సిస్టంను రీబూటింగ్ చేసిన కారణంగా విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయం తలెత్తిందనీ, రద్దయిన విమానాల పాసింజర్లు ఎయిర్‌పోర్టులకు రావద్దని, మరిన్ని ఇబ్బందులకు గురికావద్దని కోరారు. గత కొద్ది రోజులుగా ఎయిర్‌లైన్స్‌లో నిర్వహణాపరమైన అవాంతరాలు తలెత్తాయని, అప్పట్నించి సమస్య తీవ్రమైందని ఎల్బర్స్ తెలిపారు.

శ్రీలంకను ముంచేసిన ద్విత్వా తుఫాను

కొలంబో, డిసెంబర్ 5: దిత్వా తుఫాన్ శ్రీలంకను ముంచేసంది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు నమోదయ్యాయి. ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్), భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

బర్మింగ్ హామ్‌లో అగ్నిప్రమాదం

- చిక్కుకున్న తెలుగు విద్యార్థులు.. రక్షించిన సిబ్బంది

బర్మింగ్‌హమ్, డిసెంబర్ 5: అమెరికాలోని అలబామా రాష్ట్రంలోని బర్మింగ్‌హమ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు విద్యార్థుల ఉంటున్న అపార్ట్‌మెంట్ లో శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల్లో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన 10 మంది విద్యార్థులు బర్మింగ్‌హమ్‌లో ఉంటూ.. అలబామా యూనివర్సిటీలో చదువుతున్నారు. శుక్రవారం వీరు ఉంటున్న అపార్ట్‌మెంట్ లో అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం తెలియగానే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పేసి.. విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. అయితే.. ఈ ఘటనలో తీవ్రంగా గాయాలైన ఇద్దరిని ఆస్పత్రిలో చేర్పించారు. బర్మింగ్‌హమ్‌లో అగ్ని ప్రమాదం వార్త తెలియగానే అమెరికాలోని తెలుగు సంఘాలు, అలబామా యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించారు. ప్రమాదంలోంచి బయటపడిన.. తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన సహాయం చేస్తున్నారు.

సింగిడి | హైదరాబాద్ | శనివారం 06.12.2025 | 11 | ప్రతిపక్షం | Prathipaksham.in

బాబోయ్ పురుగు!

వణికిస్తున్న స్క్రబ్ టైఫస్.. ఎలా గుర్తించాలి.? లక్షణాలు ఏంటి ?

డా. కౌశల్ గోవర్ధన
వైస్ చైర్మన్
శ్రీ రామానుజ సేవా ట్రస్ట్
డా. ధనుంజయ నర్సింగ్ హోమ్
7702417779

తెలుగు రాష్ట్రాల్లో 'స్క్రబ్ టైఫస్' జ్వరాలు కలకలం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోఎక్కువగా కనిపిస్తున్నాయి.. స్క్రబ్ టైఫస్ అనేది ఓ తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ వ్యాధి. పలు రకాలు పురుగులు కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. Orientia tsutsugamushi అనే బ్యాక్టీరియా ఈ వ్యాధిని కలగజేస్తుంది. ఆసియా, ఆస్ట్రేలియా, పసిఫిక్ దీవులు తదితర ప్రాంతాల్లో నివసించే వారికి ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అయితే ఈ వ్యాధి కొత్తగా వచ్చిందేమీ కాదు, ఎప్పటి నుంచో ఉన్నదే. కానీ ప్రస్తుతం పలు చోట్ల ప్రజలకు ఇది వ్యాప్తి చెందుతోంది. కొన్ని చోట్ల కొందరు బాధితులు మరణించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కనుకనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి కరోనాలాగా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందదు. కేవలం పురుగులు కుట్టడం వల్లనే వస్తుంది. ''చిగ్గర్ మైట్స్ అనేవి లార్వా దశలో ఉండే చాలాచిన్న పురుగులు. అంటే మైక్రోస్కోప్‌లో మాత్రమే కనిపించేంత చిన్నగా సరాసరి 0.2 మిల్లీమీటర్ల పరిమాణంలో.. ఎరుపు, నారింజ రంగులో ఉంటూ చూసేందుకు నల్లి పురుగులా కనిపిస్తాయి''

నల్ల మచ్చలతో గుర్తింపు

కీలకం కుట్టిన చోట నల్లటి మచ్చ లేదా దద్దుర్లు ఉంటే జ్వరం, తలనొప్పితో పాటు కండరాల నొప్పులు ఉంటే స్క్రబ్ టైఫస్‌గా అనుమానించాలి. ''స్క్రబ్ టైఫస్ అనేది ఒక బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్. ఇది చిగ్గర్ మైట్ అనే నల్లిని పోలిన పురుగు కుట్టడం వలన వస్తుంది. కుట్టినప్పుడు మన శరీరంలోకి లార్వా దశలో ఉండే ఓరియంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా ప్రవేశిస్తుంది. దీనివల్ల స్క్రబ్ టైఫస్ అనే వ్యాధి వస్తుంది'' దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివసించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అధికంగా రాత్రి సమయాల్లో ఈ పురుగులను మనుషులను కుడుతుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ఊపిరితిత్తులు, వెన్నెముక, కిడ్నీలు, మెదడు, కాలేయం, ఇతర అవయవాలపై ప్రభావం చూపిస్తుంది. క్రమంగా రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది.

వానకాలం , చలికాలం అప్రమత్తంగా ఉండాలి..

ఈ స్క్రబ్ టైఫస్ కీటకం వర్షాకాలంలో, చలికాలం, ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండి, నేల తడిగా ఉండే కాలంలో అంటే ఆగస్ట్ నుంచి ఫిబ్రవరిలో యాక్టివ్‌గా ఉంటుంది.ఈ కాలంలో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి . ఇది అంటువ్యాధి కాదు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే స్క్రబ్ టైఫస్ జ్వరాల వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. ఇది కూడా సాధారణ జ్వరం లాంటిదే, జ్వరం బారినపడిన మూడు రోజుల వరకు తగ్గకపోతే రక్తపరీక్షల ద్వారా ఈ వ్యాధి బయటపడుతుంది. శరీరంపై చిన్న నల్లమచ్చ కనిపించిన తర్వాత జ్వరం వస్తే స్క్రబ్ టైఫస్ అనుమానించాలి. కొన్ని కేసుల్లో నల్ల మచ్చ కనిపించకపోయినా, జ్వరం లక్షణాలు కనిపించిన మూడు రోజుల తర్వాత కచ్చితంగా పరీక్షలు చేయించుకోవాలి. 1890లో జపాన్‌లో తొలిసారి ఈ జ్వరాలను గుర్తించారు. అప్పటి నుంచీ కేసులు నమోదవుతూ వస్తున్నాయి. కానీ మరణాలు మాత్రం పెద్దగా సంభవించలేదు.

స్క్రబ్ టైఫస్‌ను ఎలా గుర్తిస్తారు?

స్క్రబ్ టైఫస్ నిర్ధరణకు సిరోలజీ పరీక్షలు చేస్తారు. అంటే రక్తంలోని యాంటీబాడీలను బట్టి వ్యాధిని గుర్తించే పరీక్షలు. ఇందులో ఎలిసా టెస్ట్‌ను ఎక్కువగా చేస్తారు. ఇండైరెక్ట్ ఇమ్యునోఫ్లోరోసెన్స్ అస్సే (ఐఎఫ్ఏ) పరీక్ష ఉంటుంది. అయితే ఇది అన్నీ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండకపోవచ్చు. కానీ దీనిని ఈ వ్యాధికి 'గోల్డ్ స్టాండర్డ్' పరీక్షగా పరిగణిస్తారు. ప్రారంభదశలో వ్యాధి నిర్ధరణ కోసం కొద్ది చోట్ల పీసీఆర్ పరీక్ష కూడా చెయ్యచ్చు, నిర్ధరణ గంటలో జరిగిపోతుంది.

జాగ్రత్తలు

ప్రజలు ఈ వైరస్ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాత మంచాలు, పరుపులు, దిండ్లు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలి. నివాసం ఉండే చోట పందులు, ఎలుకల సంచారం తక్కువగా ఉండేలా చూసుకోవాలి. తడి నేలలు, పొలాలు, పశువుల పాకల్లో పనులు చేసేవారు అప్రమత్తంగా ఉండాలి. పొలం పనులకు వెళ్లేవారు రబ్బరుతో తయారుచేసిన బూట్లు ధరించాలి. పిల్లలకు కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలి... మొక్కల దగ్గర ఇన్‌సెక్ట్ రెపెల్లెంట్స్ వాడటం మంచిది. అలాగే మట్టి, గడ్డి ప్రాంతాల్లో నేరుగా కూర్చోకూడదు. పిల్లలు, దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు, గర్భిణులపై వెంటనే ప్రభావం కనిపించే అవకాశం ఉంది కాబట్టి ఈ పురుగు ఉండే అవకాశమున్న ప్రదేశాలకు ఇలాంటివారు వెళ్లకుండా చూసుకోవాలి. ఇక ఈ వ్యాధి సోకిన వారు ద్రవహారం అధికంగా తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు, వెజిటబుల్ సూప్, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలి. అలాగే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. తెల్ల అన్నం, మజ్జిగ అన్నం, కిచిడీ, ఓట్ మీల్, ఉడకబెట్టిన ఆలుగడ్డలు, పెరుగు, పెసలు, అరటి పండ్లు, బొప్పాయి, క్యారెట్లు, గుమ్మడికాయలు వంటి ఆహారాలను తీసుకుంటే శరీరానికి పోషకాలు లభించి వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఇక ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే మీ ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగు నీరు లేకుండా, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఇళ్లలో పురుగులు లేకుండా చూసుకోవాలి. ఇంట్లో ఫ్లోర్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. ఈ విధమైన జాగ్రత్తలను పాటిస్తే ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటారు.

ముఖ్య గమనిక..

" జ్వరం రాగానే అది స్క్రబ్ టైఫస్ అని భయపడాల్సిన పని లేదు. అదే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దు. ఎందుకంటే ఇది జ్వరాలు వచ్చే సీజన్. అప్రమత్తంగా ఉండాలి"

అంపైర్లతో ఫఖర్ జమాన్ వాగ్వాదం

- పాక్ క్రికెటర్ కు జరిమానా విధించిన ఐసీసీ

పాకిస్తాన్ స్టార్ క్రికెటర్ ఫఖర్ జమాన్‌కు ఐసీసీ జరిమానా విధించింది. ముక్కోణపు సిరీస్‌లో అంపైర్లతో వాగ్వాదం కారణంగా అతడి మ్యాచ్ ఫీజులో కోత విధించింది. దాంతోపాటు ఫఖర్ ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా జోడించింది. ఈ విషయమై ఐసీసీ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'ఫఖర్ జమాన్ ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడు. అందుకు అతడి మ్యాచ్ ఫీజులో పది శాతం కోత విధిస్తున్నాం. గత 24 నెలల కాలంలో ఇదే అతడి తొలి తప్పిదం కాబట్టి ఓ మెరిట్ పాయింట్ మాత్రమే జత చేస్తున్నాం. అంతర్జాతీయ మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయం పట్ల ధిక్కారం చూపినందుకు ఫఖర్‌ను శిక్షిస్తున్నాం. ఫఖర్ కూడా తన తప్పును అంగీకరించాడు' అని ఐసీసీ ప్రకటనలో పేర్కొంది. కాగా ఐసీసీ నిబంధనల ప్రకారం రెండేళ్ల కాలంలో ఓ ఆటగాడి ఖాతాలో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ డీమెరిట్ పాయింట్లు చేరితే.. ఆ ప్లేయర్‌పై నిషేధం విధిస్తారు. శ్రీలంక జింబాబ్వేలతో పాకిస్తాన్ ముక్కోణపు సిరీస్ ఆడిన విషయం తెలిసిందే. నవంబర్ 29న రావల్పిండి వేదికగా శ్రీలంకపాకిస్తాన్ ఫైనల్‌లో తలపడ్డాయి. అయితే 19వ ఓవర్‌లో ఫఖర్ తన వికెట్ పై అసంతృప్తితో ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో చాలా సేపు వాదన కొనసాగించాడు. దీంతో అతడిపై చర్యలు తీసుకుంది. ఫఖర్ తన తప్పును అంగీకరించడంతో, మ్యాచ్ రిఫరీ రియాన్ కింగ్ ప్రతిపాదించిన శిక్షను ఐసీసీ నేరుగా అమలు చేసింది. ఫార్మల్ విచారణ అవసరం లేకుండానే ఈ వ్యవహారాన్ని ముగించారు. అంపైర్లు అహ్సాన్ రాజా, ఆసిఫ్ యాకూబ్, థర్డ్ అంపైర్ రషీద్ రియాజ్, ఫోర్త్ అంపైర్ ఫయ్సల్ అఫ్రిది.. ఫఖర్‌పై ఫిర్యాదు చేశారు. అయితే లెవల్ 1 ఉల్లంఘనకు ఆటగాడిపై 50 శాతం జరిమానా విధించే అవకాశం ఉంది. కానీ పది శాతమే ఫఖర్‌పై జరిమానా విధించడం గమనార్హం.



ఆ ఇద్దరితో పెట్టుకోవద్దు

- గంభీర్, అగార్కర్‌కు రవిశాస్త్రి సలహా

టీమిండియా వెటరన్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్ క్రికెట్ కు వీడ్కోలు పలికి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. వారిరువురు 2027 ప్రపంచ కప్ ఆడుతారా? లేదా? అన్న చర్చ నడుస్తున్న నేపథ్యంలో.. తాజాగా సౌతాఫ్రికాతో మ్యాచ్‌ల్లో ప్రదర్శనతో వాళ్లు తమను తేలిగ్గా పక్కన పెట్టలేని పరిస్థితిని కల్పించారు. మరోవైపు హెడ్ కోచ్ గంభీర్, సెలక్టర్ అగార్కర్‌లతో రోహిత్, కోహ్లీకి వస్తున్న అభిప్రాయభేదాలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ కోచ్ రవిశాస్త్రి స్పందించాడు. 'ఆటలో వాళ్లిద్దరూ కాకలు తీరిన వారు. వైట్ బాల్ దిగ్గజాలు. వాళ్లను అనవసరంగా కెలకొద్దు. వాళ్లకు చిర్రెత్తుకొచ్చిందంటే అందరూ దెబ్బ తింటారు. అనుభవాన్ని అంగట్లో కొనుక్కోలేం. ఒకరు ఛేదనలో దిట్ట. ఇంకో ఆటగాడు వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదాడు. ఈ విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి' అని రవి శాస్త్రి వెల్లడించాడు. కాగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించగా.. రెండో వన్డేలో సౌతాఫ్రికా ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. అయితే రెండు వన్డేల్లో విరాట్ కోహ్లీ వరుసగా సెంచరీలు బాదాడు. మరోవైపు రోహిత్ శర్మ తొలి వన్డేలో హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే.

అవతార్: ఫైర్ అండ్ యాష్ IMAX బుకింగ్స్ ఓపెన్

జేమ్స్ కామెరూన్ రూపొందించిన 'అవతార్: ఫైర్ అండ్ యాష్' కోసం IMAX బుకింగ్స్ దేశవ్యాప్తంగా ప్రారంభమైన వెంటనే ప్రేక్షకుల్లో హై లెవల్ రెస్పాన్స్ కనిపిస్తోంది. డిసెంబర్ 19న విడుదలకు ముందు నుంచే ఈ హాలీవుడ్ బిగ్గీపై భారీ బజ్ క్రియేట్ అయింది. IMAX స్క్రీన్లను నిర్వహిస్తున్న PVR INOX, ఈసారి ముందుగానే యాక్షన్‌లోకి దిగి ముఖ్యమైన థియేటర్లలో ప్రత్యేక బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసింది. యాప్, వెబ్‌సైట్, థియేటర్ కౌంటర్ వంటి మూడు ఆప్షన్ల ద్వారా టికెట్లు బుక్ చేసుకునే సౌకర్యం ఉంది. ప్రచారం కూడా శరవేగంగా కొనసాగుతోంది. అవతార్ సిరీస్‌లో మూడో భాగంగా వస్తున్న 'ఫైర్ అండ్ యాష్', పండోరా ప్రపంచానికే మరో కొత్త షేడ్ ఇవ్వబోతోంది. ఫైర్ క్లాన్ నాయకుడు వరంగ్ పాత్ర కథకు ముఖ్య దిశన ఇవ్వబోతుందని తెలుస్తోంది. కొత్త క్లాన్లు, కొత్త కల్చర్స్, ఎమోషనల్ డెప్త్ ఇవన్నీ కలిసి విజువల్‌గా కూడా పెద్ద ఎత్తున ఆకట్టుకునే ఛాన్సులు ఉన్నాయి. డిసెంబర్ 19న సినిమా ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో భారీగా విడుదల కానుంది. IMAX షోలకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ముందుగానే టికెట్లు సెక్యూర్ చేసుకోవాలని థియేటర్లు సూచిస్తున్నాయి.

'దండోరా' విడుదలకు సిద్ధం

వైవిధ్యమైన చిత్రాలను ఓవర్సీస్ ప్రేక్షకులకు అందించే లక్ష్యంగా అడుగులేస్తోన్న ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ మరో డిఫరెంట్ మూవీతో మెప్పించటానికి సిద్ధమవుతోది. ఆ సినిమా ఏదో కాదు.. సామాజిక స్పృహతో రూపొందుతోన్న చిత్రం 'దండోరా'. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన వీడియో గ్లింప్స్, టీజర్, సాంగ్‌లకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. డిసెంబర్ 25న ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ అవుతోంది. నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న ఈ సినిమాలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమవతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు.

'అమరకావ్యం' తేరే ఇష్క్ మై

ధనుష్, కృతి సనన్ హీరో హీరోయిన్లుగా ఆనంద్ ఎల్.రాయ్ దర్శకత్వంలో భూషణ్ కుమార్ నిర్మించిన చిత్రం 'తేరే ఇష్క్ మై'కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ దక్కుతోంది. ఇప్పటికే సినిమా బాక్సాఫీస్ దగ్గర దూసుకెళ్తోంది. ధనుష్, కృతి నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యి వారిని ప్రశంసిస్తున్నారు. సినిమాలోని పాత్రలు, వాటి మధ్య ఉన్న ఎమోషన్స్, ఎ.ఆర్.రెహ్మాన్ సంగీతం ఇలా అన్నీ కలిసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. దీన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా సినిమా తెలుగు ట్రైలర్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. దీంతో సినిమా చూడాలనే ఎగ్జయిట్మెంట్ పెరుగుతోంది. హీరోహీరోయిన్ మధ్య ప్రేమ, కొన్ని పరిస్థితుల్లో హీరో ప్రేమను కోల్పోవటం, ఆ బాధ నుంచి బయటకు రావటం వంటి ఫీలింగ్స్‌ను ట్రైలర్‌లో చాలా చక్కగా చూపించారు. కథలోని డెప్త్, ప్రేమలోని తెలియని బాధలను కూడా ప్రేక్షకులు మెచ్చే రీతిలో తెరకెక్కించారు. కథను సినిమాగా తెరకెక్కించటంలో తన ప్రత్యేకతను చాటే దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ శైలి ఇందులో స్పష్టంగా తెలుస్తోంది. సినిమాలోని ఎమోషనల్ డెప్త్‌ను తన రైటింగ్ స్టైల్లోనే ఆయన ఆవిష్కరించాడు. ఇది సినిమాను మరింత గొప్ప సినిమాటిక్ జర్నీగా మార్చింది.

ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌కు నామినేట్ అయిన షఫాలీ వర్మ

మహిళల వన్డే ప్రపంచ కప్ నెగ్గి.. టీమిండియా విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదింపుతూ అమ్మాయిలు అద్భుత ప్రదర్శన చేశారు. ముఖ్యంగా అనూహ్యంగా జట్టులోకి వచ్చి అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ మెరిసిన ఓపెనర్ షఫాలీ వర్మ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేటైంది. సెమీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఓపెనర్‌గా ఉన్న ప్రతికా రావల్ సెంచరీలతో మెరిసి అద్భుతంగా రాణించింది. అకస్మాత్తుగా ప్రతికా గాయపడటంతో అనూహ్యంగా షఫాలీ జట్టులోకి వచ్చింది. తొలి మ్యాచ్‌లో విఫలమైంది. కానీ సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో 78 బంతులు ఎదుర్కొని 87 పరుగులు చేసి సత్తా చాటింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ అనూహ్య నిర్ణయంతో బాల్ అందుకున్న షఫాలీ.. రెండు కీలక వికెట్లను నేలకూల్చి విజృంభించింది. ఐసీపీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కోసం షఫాలీ వర్మతో పాటు యూఏఈకి చెందిన ఈషా ఓజా, థాయ్‌లాండ్‌కు చెందిన తిపట్చా పుట్టావాంగ్ నామినేట్ అయ్యారు. ఐసీసీ ఉమెన్స్ ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీలో ఓజా అద్భుత ప్రదర్శన చేసింది. ఏడు టీ20 మ్యాచుల్లో 137.50 స్ట్రైక్ రేట్‌తో 187 పరుగులు చేసింది. బంతితో ఏడు వికెట్లతో చెలరేగింది. అలాగే థాయ్‌లాండ్‌కు చెందిన స్పిన్నర్ తిపట్చా పుట్టావాంగ్ ఐసీసీ ఉమెన్స్ ఎమర్జింగ్ నేషన్స్ టోర్నీలో 15 వికెట్లు సాధించింది.

రాజస్థాన్ కెప్టెన్ ఎవరు..?

- నిర్ణయించేది ఫ్రాంచైజీనే: రియాన్ పరాగ్

ఐపీఎల్ 2026 సందడి ఇప్పటికే మొదలైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా మినీ వేలం జరగనుంది. ఇప్పటికే ఆయా ఫ్రాంచైజీలు తన రిటెన్షన్, రిలీజ్ లిస్ట్‌ను ప్రకటించాయి. ఇందులో అందరి దృష్టిని ఆకర్షించింది.. సంజూ శాంసన్‌రవీంద్ర జడేజా ట్రేడ్! చెన్నై సూపర్ కింగ్స్ జట్టు.. రవీంద్ర జడేజాను వదిలి సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎవరు ఉండనున్నారు? అనేది అందరి ప్రశ్న. దేశవాళీ క్రికెట్‌లో అస్సాం జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన రియాన్ పరాగ్ ఐపీఎల్‌లో కూడా నాయకత్వం వహించిన అనుభవం ఉంది. గత సీజన్‌లో ఆర్ఆర్ కెప్టెన్ సంజూ శాంసన్ గాయం బారిన పడినప్పుడు.. ఎనిమిది మ్యాచ్‌లకు రియాన్ నాయకత్వం వహించాడు. 'గత సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించా. డ్రెస్సింగ్ రూమ్‌లో విశ్లేషణల సమయంలో 80శాతం సరైన నిర్ణయాలు తీసుకున్నాననే నమ్మకం నాకుంది. ఈ సారి కెప్టెన్ బాధ్యతలు ఎవరికి ఇస్తారనే విషయంపై పూర్తి నిర్ణయం ఫ్రాంచైజీదే' అని రియాన్ పరాగ్ వెల్లడించాడు. 'కెప్టెన్ నిర్ణయం డిసెంబర్ 16న జరిగే మినీ వేలం తర్వాతే అని ఇప్పటికే ఆర్ఆర్ ఓనర్ మనోజ్ సర్ స్పష్టం చేశారు. దీని గురించి ఇప్పటి నుంచే ఆలోచిస్తే మానసిక ఒత్తిడికి గురవుతాం. జట్టు నన్నే కెప్టెన్‌గా కావాలి అనుకుంటే సిద్ధంగా ఉన్నా. లేదా ప్లేయర్‌గానే నేను ఎక్కువ ఉపయోగపడతా అనుకుంటే దానికీ రెడీ. కెప్టెన్సీ అంటే కేవలం పేరు ప్రఖ్యాతి మాత్రమే కాదు. అసలు క్రికెట్‌కు దాదాపు 20 శాతం మాత్రమే సమయం దొరుకుతుంది. మిగతా అంతా మీటింగ్‌లు, మీడియా, స్పాన్సర్ షూట్లతోనే నిండిపోతుంది' అని పరాగ్ వివరించాడు.

సంక్రాంతికి వస్తున్న 'నారి నారి నడుమ మురారి'

చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ డెబ్యు చేసిన రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. ఇది ఫెస్టివల్ కి పర్ఫెక్ట్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మేకర్స్ ఎక్సయిటింగ్ రిలీజ్ అప్డేట్ ఇచ్చారు. నారి నారి నడుమ మురారి 2026లో ప్రపంచవ్యాప్తంగా సంక్రాంతికి థియేటర్లలోకి రానుంది. ఇది తెలుగు సినిమా రిలీజెస్ కి బిగ్గెస్ట్ సీజన్. ఈ సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్టైమెంట్ కావడంతో సంక్రాంతి విడుదలకు పర్ఫెక్ట్.

Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200